

ఇకపై పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటా: కామినేని శ్రీనివాసరావు

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేలా సంక్రాంతి కార్యక్రమాలు

సంపుటి : 03 సంచిక : 324 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 08-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


### రూ.4500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల

# భారాన్ని ప్రభుత్వమే భరించింది



- గత ప్రభుత్వంలో పోయిన బ్రాండ్ ఇమేజ్ ఇప్పుడు తిరిగి వచ్చిందన్న చంద్రబాబు
- టాటా, అదానీ, రిలయెన్స్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెడుతున్నాయని వెల్లడి
- 2026లోనూ ఇదే ఉత్సాహంతో పనిచేయాలని అధికారులకు దిశానిర్దేశం

అమరావతి: "సక్సెస్ ఇచ్చే కిక్ అద్భుతంగా ఉంటుంది. ఆ కిక్ కోసమే మనమందరం కలిసికట్టుగా పనిచేయాలి. పాలనలో వేగాన్ని పెంచి, ప్రజలకు వేగంగా సుపరిపాలన ఫలాలను అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులకు, ఉన్నతాధికారులకు దిశానిర్దేశం చేశారు. 2025లో సాధించిన విజయాల స్ఫూర్తితో 2026లోనూ అదే ఉత్సాహంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) 14వ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిగతా..2లో



## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఇక నుంచి ఈ స్టేషన్ లోనూ ఆగుతుంది!

- అనపర్తి రైల్వే స్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్
- జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి
- ఎన్నికల హామీని ఏడాదిన్నరలోనే నెరవేర్చామని వెల్లడి
- ప్రజల చిరకాల డిమాండ్ తీరడంతో స్థానికుల హర్షం

## సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

కూటమి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తోందని షర్మిల విమర్శ

రెండేళ్లుగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని ఫైర్

ఇది జాబ్ క్యాలెండర్ కాదు, జోక్ క్యాలెండర్ అంటూ ఎద్దేవా

రాష్ట్రంలో 2 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వ్యాఖ్య

తక్షణమే ఉద్యోగాల భర్తీకి షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చి రెండేళు గడుస్తున్నా, ఏటా జనవరి 1న జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీని నెరవేర్చకుండా నిరుద్యోగ యువతను ఘోరంగా వంచిస్తున్నారని ఆమె మండిపడ్డారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదని, యువతను దగా చేసిన 'దగా క్యాలెండర్', హామీని మిగతా..2లో



## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు: మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్య

- కవిత కూడా కాంగ్రెస్‌లో చేరవచ్చని అభిప్రాయపడిన మల్‌రెడ్డి రంగారెడ్డి
- నాకు మంత్రి పదవి ఇవ్వండి అంటూ హైకమాండ్ కు విజ్ఞప్తి

## కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు భారీగా తరలివచ్చిన అభిమానులు



బాల్కనీలో నిలబడి అందరికీ అభివాదం చేసిన కవిత

కిందకు వచ్చి అందరినీ పలకరించిన వైనం

మీరే నా బలం అంటూ కవిత భావోద్వేగం

హైదరాబాద్: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటి వద్దకు భారీ సంఖ్యలో ఆమె అభిమానులు చేరుకున్నారు. 'తెలంగాణ జాగృతి'ని రాజకీయ శక్తిగా మార్చబోతున్నామని ఆమె ప్రకటించిన వెంటనే, రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నేతలు, ఉద్యమ కార్యకర్తలు భారీగా హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఆమె నివాసం వద్దకు తరలివచ్చారు. ఈ సందర్భంగా కవిత తన ఇంటి బాల్కనీలో నిలబడి అందరికీ చేతులు జోడించి అభివాదం చేశారు. మిగతా..2లో

# రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!

- ★ ఔటర్ రింగ్ రోడ్డు చుట్టూ 140 కిలోమీటర్ల వాటర్ రింగ్ మెయిన్ నిర్మాణం
- ★ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేసిన జలమండలి
- ★ త్వరలో ప్రభుత్వానికి డీపీఆర్ సమర్పించి పరిపాలన, ఆర్థిక అనుమతులు కోరనున్న అధికారులు
- ★ గోదావరి, కృష్ణా సహా అన్ని నీటి వనరులను అనుసంధానించి సరఫరా



హైదరాబాద్: భాగ్యనగర ప్రజల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా హైదరాబాద్ మహానగర పాలక సంస్థ జలమండలి (ఎవీఔూదీ) ఒక బృహత్ ప్రణాళికను సిద్ధం చేసింది. నగరానికి నిరంతరాయంగా, ఎలాంటి అంతరాయం లేకుండా నీటిని సరఫరా చేసే లక్ష్యంతో ఏకంగా రూ. 8,000 కోట్ల అంచనా వ్యయంతో భారీ ప్రాజెక్టును ప్రతిపాదించింది. మిగతా..2లో

## నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత... భారత్ అప్రమత్తం

నేపాల్ లో మత ఘర్షణలు.. ఒక ప్రార్థనా స్థలంపై కొందరి దాడి



పలు ప్రాంతాల్లో ఆందోళనకారుల నిరసన

అప్రమత్తమైన భారత ప్రభుత్వం

నేపాల్ సరిహద్దులు మూసివేత

## ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటే.. నాటో అంతమయినట్టే: డెన్మార్క్ పీఎం



గ్రీన్‌లాండ్‌పై కన్నేసిన డొనాల్డ్ ట్రంప్

20 రోజుల్లో గ్రీన్‌లాండ్ గురించి మాట్లాడదామని వ్యాఖ్య

తమ రాజ్యంలోని భూభాగాన్ని ఆక్రమించే హక్కు అమెరికాకు లేదన్న డెన్మార్క్ పీఎం

## మరోసారి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సోనియాగాంధీ

దగ్గు, శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న సోనియా



సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరిక

సోనియా ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు

## సిద్ధూ పూర్తికాలం సీఎంగా ఉంటారన్న డీకే... అధిష్ఠానం చూసుకుంటుందన్న సిద్ధరామయ్య

పూర్తికాలం సీఎంగా కొనసాగడం అధిష్ఠానం నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుందన్న సిద్ధరామయ్య

- సీఎం ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- తమ మధ్య ఎలాంటి గందరగోళం లేదని, మీడియానే సృష్టిస్తోందని డీకే వ్యాఖ్య



కర్ణాటక: కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి తెరపైకి వచ్చింది. తాను పూర్తికాలం సీఎంగా కొనసాగుతానో? లేదో? పార్టీ అధిష్ఠానం నిర్ణయిస్తుందని సీఎం సిద్ధరామయ్య స్వయంగా చెప్పారు. ఇవాళ మైసూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. "నా పదవీకాలం మిగతా..2లో

# 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం

- కేంద్ర బడ్జెట్ 2026 తేదీపై సందిగ్ధత.. ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారా?
- ఫిబ్రవరి 1 ఆదివారం కావడంతో తేదీ మార్పుపై చర్చ
- గతంలోనూ వారాంతాల్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భాలు
- తుది నిర్ణయం పార్లమెంటరీ వ్యవహారాల కమిటీదేనని వెల్లడి




ఢిల్లీ: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్న 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఆసక్తికర చర్చ జరుగుతోంది. 2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. మిగతా..2లో




## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్

- 2019 మున్సిపల్ చట్టంలో కీలక మార్పు చేస్తూ బిల్లుకు సభ్యులు ఆమోదం
- ఓటర్ల జాబితా సవరణకు 60 రోజుల ముందే సమాచారం ఇవ్వాలన్న నిబంధన తొలగింపు
- తెలంగాణ శాసనసభలో మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

## ఆ కిక్ కోసమే మనమందరం
# కలిసికట్టుగా పనిచేయాలి

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందరి సమష్టి కృషితోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా దెబ్బతిన్న 'బ్రాండ్ ఏపీ'ని తిరిగి నిలబెట్టగలిగామని చంద్రబాబు అన్నారు. "2025లో రాష్ట్రం కోసం అందరూ అద్భుతంగా పనిచేశారు. మన టీమ్‌వర్క్ ఫలితంగానే రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తరలివచ్చాయి. టాటా, జిందాల్, బిర్లా, అదానీ, రిలయెన్స్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చాయి" అని ఆయన వివరించారు. ఈ క్రమంలో ఏ చిన్న పొరపాటుకు తావివ్వకుండా మంత్రులు, అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. విద్యుత్ రంగంలో ప్రభుత్వం సాధించిన విజయాలను సీఎం ప్రత్యేకంగా ప్రస్తావించారు. "విద్యుత్ ఛార్జీలను 13 పైసలు తగ్గించాం. ప్రజలపై రూ.4,500 కోట్ల ట్రూఅప్ ఛార్జీల భారాన్ని మోపకుండా ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను కూడా తగ్గించేందుకు ప్రణాళికలు రచిస్తున్నాం. 2029 నాటికి విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ.3.70కి తగ్గించడమే లక్ష్యం. విద్యుత్ రంగంలో మనం చేసిన కృషి వల్లే రాష్ట్రానికి డేటా సెంటర్లు వస్తున్నాయి" అని చంద్రబాబు పేర్కొన్నారు. దావోస్ పర్యటన ద్వారా ఏపీ బ్రాండ్‌ను ప్రపంచానికి ప్రమోట్ చేయగలిగామని, విదేశీ కంపెనీలను ఆకర్షించడంలో విజయం సాధించామని తెలిపారు. గూగుల్ సెంటర్‌ను రాష్ట్రానికి తీసుకురావడంలో మంత్రి నారా లోకేశ్ ఎంతో కృషి చేశారంటూ అభినందించారు. కాగా, ఈ 14వ ఎస్ఐపీబీ సమావేశంలో పరిశ్రమలు, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, ఇంధన రంగాల్లో పలు కీలక పెట్టుబడుల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. గత 13 సమావేశాల్లో రూ.8.55 లక్షల కోట్ల పెట్టుబడులకు, 8.23 లక్షల ఉద్యోగాలకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపిన విషయాన్ని అధికారులు గుర్తుచేశారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పయ్యావుల కేశవ్, గొట్టిపాటి రవి, టీజీ భరత్... సీఎస్ విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదు: షర్మిల

మొదటి పేజి తరువాయి

'దగా క్యాలెండర్', హామీని అపహాస్యం చేసిన 'జోక్ క్యాలెండర్' అని ఆమె అభివర్ణించారు. సంవత్సరాలు మారుతున్నా జాబ్ క్యాలెండర్ కు దిక్కులేదంటూ ట్వీట్ చేశారు. ఆమె సోషల్ మీడియాలో స్పందిస్తూ, "గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు జాబ్ క్యాలెండర్ పేరుతో యువత చెవుల్లో పూలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏకంగా క్యాలీఫ్లవర్లు పెడుతోంది" అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2025 జనవరి 1న ఇస్తామన్న క్యాలెండర్ ఏమైందని, ఇప్పుడు రెండో ఏడాది కూడా దాని ఊసెత్తకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎన్నికల ముందు ఉద్యోగాల పేరుతో ఆశ చూపి, భారీగా ఓట్లు దండుకుని, ఇప్పుడు వారి జీవితాలతో చెలగాటమాడటం ప్రభుత్వానికి తగదని హితవు పలికారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 లక్షల మంది నిరుద్యోగ యువత జాబ్ క్యాలెండర్ కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాల కోసం ఉన్న ఆస్తులు అమ్ముకుని మరీ కోచింగ్ సెంటర్లకు వేలకు వేలు ఫీజులు చెల్లిస్తున్నారని, ప్రభుత్వం నుంచి స్పష్టత లేక వారు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో కలిపి సుమారు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నట్లు అంచనా ఉందని, అయినా ప్రభుత్వం వాటి భర్తీపై ఎందుకు నిర్లక్ష్యం వహిస్తోందని నిలదీశారు. 'ఇదిగో, అదిగో' అని ఊరించడం మానుకుని, ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల ఉద్యోగాల భర్తీకి తక్షణమే జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని రాష్ట్ర నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం విఫలమైతే, కాంగ్రెస్ పార్టీ యువత పక్షాన నిలబడి పోరాడుతుందని హెచ్చరించారు.

# రూ.8000 కోట్లతో ఓఆర్ఆర్ చుట్టూ వాటర్ గ్రిడ్!

మొదటి పేజి తరువాయి

ఔటర్ రింగ్ రోడ్డు వెంబడి ఒక వాటర్ రింగ్ మెయిన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రతిపాదనకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక కూడా పూర్తయింది. త్వరలోనే దీన్ని పరిపాలన, ఆర్థిక అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ప్రస్తుత సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రస్తుతం హైదరాబాద్‌లో పాక్షికంగా లీనియర్ పైప్‌లైన్ వ్యవస్థ అమల్లో ఉంది. దీనివల్ల ప్రధాన పైప్‌లైన్‌లో ఎక్కడైనా మరమ్మతులు వచ్చినా లేదా ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తినా, ఆ లైన్‌పై ఆధారపడిన లక్షలాది మందికి గంటల తరబడి, కొన్నిసార్లు రోజుల తరబడి నీటి సరఫరా నిలిచిపోతోంది. ఉదాహరణకు, ఎల్బీ నగర్ జోన్‌లోని కొన్ని ప్రాంతాలు అక్కంపల్లి రిజర్వాయర్‌పైనే ఆధారపడటంతో 3 నుంచి 4 రోజులకు ఒకసారి మాత్రమే నీటిని పొందుతున్నాయి. ఈ సమస్యలను అధిగమించి, నగరాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఈ రింగ్ మెయిన్ వ్యవస్థను ప్రతిపాదించారు. కోటిన్నర జనాభాకు చేరువవుతున్న నగరానికి ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది.

ప్రాజెక్ట్ స్వరూపం ఇదే

ఈ ప్రాజెక్టులో భాగంగా ఓఆర్ఆర్ చుట్టూ 140 కిలోమీటర్ల పొడవునా ప్రధాన పైప్‌లైన్ (రింగ్ మెయిన్) నిర్మిస్తారు. దీనికి అనుబంధంగా, ఓఆర్ఆర్‌కు సమీపంలోని అంతర్గత ప్రాంతాలకు నీటిని చేరవేసేందుకు 98 కిలోమీటర్ల పొడవైన రేడియల్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తారు. ఈ వ్యవస్థ ద్వారా నగరానికి నీటిని సరఫరా చేస్తున్న ఐదు ప్రధాన వనరులైన గోదావరి, కృష్ణా, మంజీరా, ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లను పరస్పరం అనుసంధానిస్తారు. "ఈ అనుసంధానం వల్ల నగరంలోని ఏ ప్రాంతమూ కేవలం ఒకే నీటి వనరుపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఒక మార్గంలో సరఫరాకు అంతరాయం కలిగితే, తక్షణమే మరో మార్గం నుంచి నీటిని మళ్లించి సరఫరాను స్థిరీకరించవచ్చు. ఇది మొత్తం సరఫరా వ్యవస్థకు భరోసా ఇస్తుంది" అని జలమండలికి చెందిన ఒక సీనియర్ అధికారి వివరించారు. ఇదే సమయంలో, మంజీరా, ఉస్మాన్‌సాగర్ సరఫరా నెట్‌వర్క్‌ల ఆధునికీకరణకు రూ.1,000 కోట్లతో పనులు చేపడుతున్నామని, దీనివల్ల నీటి నష్టాలను తగ్గించి, నాణ్యతను పెంచవచ్చని ఆయన తెలిపారు. ఈ డీపీఆర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించిన వెంటనే తదుపరి ప్రక్రియ ప్రారంభమవుతుంది. గోదావరి ఫేజ్-II ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చే 2027 నాటికి ఈ రింగ్ మెయిన్ ప్రాజెక్టును కూడా పూర్తి చేయాలని జలమండలి లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే హైదరాబాద్ నీటి సరఫరా వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక మార్పు అవుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## 2026 కేంద్ర బడ్జెట్ తేదీపై నెలకొన్న గందరగోళం

మొదటి పేజి తరువాయి

2017 నుంచి ఏటా ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం సంప్రదాయంగా వస్తోంది. అయితే 2026లో ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో బడ్జెట్ ప్రవేశపెట్టే తేదీ మారుతుందా? లేదా? అనే దానిపై సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వం బడ్జెట్‌ను ఫిబ్రవరి 2న ప్రవేశపెట్టవచ్చని కొన్ని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

వారాంతంలో బడ్జెట్ కొత్తేమీ కాదు

బడ్జెట్‌ను వారాంతంలో ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి సందర్భాలు ఉన్నాయి. 2025లో బడ్జెట్‌ను శనివారం నాడు ప్రవేశపెట్టారు. అంతకుముందు దివంగత ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ 2015 ఫిబ్రవరి 28 (శనివారం), 2016 ఫిబ్రవరి 28 (ఆదివారం) తేదీల్లో బడ్జెట్‌ను సమర్పించారు. పార్లమెంటరీ సంప్రదాయాలను అనుసరిస్తే, ఆదివారం నాడు కూడా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. దీనిపై పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సరైన సమయంలో తుది నిర్ణయం తీసుకుంటుందని మంత్రి కిరణ్ రిజిజు స్పష్టం చేశారు.

ఫిబ్రవరి 1 తేదీ ఎందుకంత ముఖ్యం?

2017కు ముందు కేంద్ర బడ్జెట్‌ను ఫిబ్రవరి చివరి పనిదినాన ప్రవేశపెట్టేవారు. దీనివల్ల బడ్జెట్ ఆమోద ప్రక్రియ ఆలస్యమయ్యేది. కొత్త ఆర్థిక సంవత్సరం (ఏప్రిల్ 1) ప్రారంభమైన తర్వాత కూడా కొన్ని నెలల పాటు బడ్జెట్ ఆమోదం పొందకపోయేది. ఈ సమయంలో ప్రభుత్వ ఖర్చుల కోసం పార్లమెంట్ 'ఓట్ ఆన్ అకౌంట్' ను ఆమోదించాల్సి వచ్చేది. ఈ జాప్యాన్ని నివారించడానికి 2017లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. దీనివల్ల మార్చి 31లోపే బడ్జెట్ ఆమోద ప్రక్రియ పూర్తి చేయడానికి పార్లమెంటుకు తగినంత సమయం లభిస్తుంది. గతంలో ఆదివారాల్లో పార్లమెంట్ సమావేశమైన సందర్భాలు కూడా ఉన్నాయి. కోవిడ్-19 సమయంలో, అలాగే పార్లమెంట్ తొలి సమావేశం 60వ వార్షికోత్సవం సందర్భంగా 2012లో ఆదివారం నాడు సభ జరిగింది. ఈ నేపథ్యంలో 2026 బడ్జెట్ తేదీపై ప్రభుత్వం సంప్రదాయం, సౌలభ్యం మధ్య సమన్వయం సాధిస్తూ త్వరలోనే తుది నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత... భారత్ అప్రమత్తం

ఢిల్లీ: హిమాలయ దేశం నేపాల్‌లో మతపరమైన ఘర్షణలు చెలరేగాయి. ధనుశా జిల్లాలో ఒక ప్రార్థనా స్థలంపై కొందరు దాడికి పాల్పడి, ధ్వంసం చేశారు. దీనిని సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆందోళనలు చెలరేగాయి. రాహౌల్, పర్సా ప్రాంతాల్లో ఆందోళకారులు నిరసనలకు దిగారు. ఈ క్రమంలో ఆయా ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పెద్ద సంఖ్యలో భద్రతాదళాలు రంగంలోకి దిగాయి. కొన్ని చోట్ల పరిస్థితి హింసాత్మకంగా మారడంతో స్థానిక యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టింది. పలు ప్రాంతాల్లో కర్ఫ్యూ విధించారు.

## కవితకు మద్దతుగా ఆమె ఇంటి వద్దకు
# భారీగా తరలివచ్చిన అభిమానులు

మొదటి పేజి తరువాయి

తర్వాత కిందకు వచ్చి ప్రతి ఒక్కరినీ పలకరించారు. "ఎలా ఉన్నారు? ఇంట్లో అందరూ బాగున్నారా?" అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమ కాలం నుంచి తన వెన్నంటి ఉండి, ఇప్పుడు కష్టకాలంలో కూడా మద్దతుగా నిలిచిన ఉద్యమకారులను చూసి కవిత భావోద్వేగానికి లోనయ్యారు. కళ్లలో నీళ్లు తిరిగాయి. ఆమె గొంతు కంపిస్తూ "మీరు లేకపోతే నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు. మీరు నా బలం" అంటూ మాట్లాడారు. ఈ సందర్భంలో అక్కడి పరిసర ప్రాంతాలు నినాదాలతో మారుమోగాయి. "జై తెలంగాణ... కవితక్క నాయకత్వం వర్ధిల్లాలి... తెలంగాణ జాగృతి జిందాబాద్" అంటూ నినాదాలు చేశారు. "ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న కవితకు అండగా ఉంటాం. తెలంగాణ జాగృతి ద్వారా ప్రజల కోసం పనిచేస్తాం" అని నినదించారు. మరోవైపు, రాజకీయ శక్తిగా అవతరించబోతున్నామంటూ కవిత చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయింది. కవిత రాజకీయ పార్టీని ప్రకటిస్తే... రాష్ట్ర రాజకీయ సమీకరణలు మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## సిద్ధూ పూర్తికాలం సీఎంగా ఉంటారన్న డీకే...
# అధిష్ఠానం చూసుకుంటుందన్న సిద్ధరామయ్య

మొదటి పేజి తరువాయి

"నా పదవీకాలం పూర్తిచేస్తానా? లేదా? అన్నది అధిష్ఠానం నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. అధిష్ఠానంపై నాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన పేర్కొన్నారు. గతంలో తాను ఐదేళ్లు సీఎంగా ఉంటానని ధీమా వ్యక్తం చేసిన సిద్ధరామయ్య, ఇప్పుడు ఇలా మాట్లాడటం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈరోజే బెంగళూరులో మాట్లాడిన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఆసక్తికరంగా స్పందించారు. సిద్ధరామయ్య తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకోవాలని తాను కోరుకుంటున్నానని తెలిపారు. "ఆయనకు అంతా మంచే జరగాలి. మా మధ్య ఎలాంటి గందరగోళం లేదు. అదంతా మీడియా సృష్టే. ఆయన మరిన్ని విజయాలు సాధించాలి" అని శివకుమార్ ఆకాంక్షించారు. ఇటీవల బళ్లారిలో జరిగిన ఘర్షణల గురించి ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలకు బీజేపీ భంగం కలిగిస్తోందని ఆరోపించారు. మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ రూ. 25 లక్షల పరిహారం నగదు రూపంలో ఇవ్వడంపై వచ్చిన ఆరోపణల గురించి ఆయనతో మాట్లాడతానని చెప్పారు. సోనియా గాంధీ ఆసుపత్రిలో చేరడంపై స్పందిస్తూ, ఆమె త్వరగా కోలుకోవాలని, దేశానికి, పార్టీకి ఆమె మార్గనిర్దేశం ఎంతో అవసరమని శివకుమార్ ఆకాంక్షించారు.

# ఇటు కాంగ్రెస్.. అటు బీఆర్ఎస్

మహబూబ్‌నగర్: ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతోంది. అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో భారీ బహిరంగ సభకు సన్నద్ధమవుతోంది. ఈ సభకు ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి పాలమూరుకు చెందిన ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రాజెక్టుల బాట పట్టారు. సంక్రాంతి తర్వాత కేసీఆర్ సభ ఉండనున్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సైతం మహబూబ్‌నగర్‌నే ఎంచుకున్నట్లు తెలుస్తోంది. తొలుత వచ్చేనెల మూడో తేదీన జడ్చర్ల నియోజకవర్గంలో ట్రిపుల్ ఐటీ ప్రారంభోత్సవానికి రానున్నట్లు ఆ పార్టీ నేతలు ప్రకటించారు. అయితే అంతకన్నా ముందుగానే మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. నగరంలో సుమారు రూ.1,200 కోట్లతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, తాగునీటి శుద్ధీకరణ తదితర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం. ఈనెల 10న ఓటర్ల తుది జాబితా ప్రకటించనుండగా.. ఆ తర్వాత పురపాలికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి పాలమూరు నుంచే ఇటు కాంగ్రెస్.. అటు బీఆర్ఎస్ ఎన్నికల శంఖారావం మోగించనున్నట్లు తెలుస్తోంది.

## యూపీలో 'ఎస్ఐఆర్'.. వివిధ కారణాలతో
# 2.8 కోట్ల ఓట్ల తొలగింపు

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) మంగళవారం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 15.44 కోట్ల మంది ఓటర్లలో 2.8 కోట్ల మంది ఓటర్లను తొలగించినట్లు ఈసీ తెలిపింది. శాశ్వతంగా వలసపోయిన వారు, మరణించిన వారు, బహుళ రిజిస్ట్రేషన్లు వంటి కారణాల వల్ల ఈ తొలగింపులు జరిగాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నవదీప్ రిన్వా తెలిపారు. ప్రస్తుతం 12.55 కోట్ల మంది ఓటర్ల పేర్లను జాబితాలో కొనసాగించినట్లు ఆయన వెల్లడించారు. తొలగించిన 2.89 కోట్ల మందిలో 46 లక్షల మంది మరణించారని, 2.17 కోట్ల మంది ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లారని, 25.47 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువచోట్ల ఓటర్లుగా నమోదు చేసుకున్నారని అధికారులు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు ఉత్తరప్రదేశ్‌లో 15.44 కోట్ల మంది ఓటర్లు ఉండగా, వివిధ కారణాల వల్ల ఓటర్ల తొలగింపుల అనంతరం ఆ సంఖ్య 12.56 కోట్లకు తగ్గింది. ఓటర్లు తమ పేరు ముసాయిదా జాబితాలో ఉందో లేదో యాప్ ద్వారా లేదా ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ విధానాల్లో అభ్యంతరాలను స్వీకరిస్తామని, వాటిని పరిష్కరించిన తర్వాత తుది జాబితాను మార్చి 6న విడుదల చేస్తామని అధికారులు తెలిపారు.

## రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదు

హైదరాబాద్: వరంగల్ జిల్లా జనగామలో సర్పంచ్ ల సన్మాన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సీఎం రేవంత్ రెడ్డి, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో సీనియర్లను తొక్కేసి అడ్డదారిలో ముఖ్యమంత్రి అయిన రేవంత్... అసెంబ్లీలో, బయటా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ తన గన్‌మెన్‌పై కూడా చేయి చేసుకునే స్థాయికి దిగజారారని, ఆయన పరిస్థితి పిచ్చి పట్టినట్లు ఉందని సెటైర్లు వేశారు. రేవంత్ భార్య గీతమ్మ ఆయన్ను కట్టేయాలి, లేకపోతే ఎవరినైనా కరిచే ప్రమాదం ఉందని అన్నారు. సీఎం రేవంత్‌కు కనీస భౌగోళిక జ్ఞానం కూడా లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు గోదావరిపై ఉందో, కృష్ణా నదిపై ఉందో... బాక్రానంగల్ ప్రాజెక్టు ఎక్కడ ఉందో కూడా తెలియని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. గత రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో సిగ్గులేని మాటలు, రోత చేతలు తప్ప రాష్ట్రానికి ఏమీ చేయలేదని దుయ్యబట్టారు. కేసీఆర్‌ను "ఉరి తీయాలి" అని అన్న రేవంత్ మాటలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు.

## ఢిల్లీ గాలిలో ప్రమాదకర 'సూపర్‌బగ్స్'

డిల్లీ: దేశ రాజధాని ఢిల్లీని శీతాకాలంలో కమ్మేసే విషపూరిత పొగమంచు కేవలం శ్వాసకోశ ఇబ్బందులనే కాకుండా, అంతకు మించిన ఆరోగ్య విపత్తును మోసుకొస్తోందని తాజా అధ్యయనం హెచ్చరించింది. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఢిల్లీ గాలిలో యాంటీబయాటిక్స్‌ను సైతం ఎదిరించే 'సూపర్‌బగ్స్' (యాంటీబయాటిక్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా) ఉన్నట్లు తేలింది. 'నేచర్ - సైంటిఫిక్ రిపోర్ట్స్' జర్నల్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. పరిశోధకులు ఢిల్లీలోని రద్దీ మార్కెట్లు, మురికివాడలు, నివాస ప్రాంతాలు, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల వద్ద గాలి నమూనాలను సేకరించారు. శీతాకాలంలో కాలుష్యం గరిష్ట స్థాయికి చేరుకున్నప్పుడు, ఈ బ్యాక్టీరియా కౌంట్ ప్రతి క్యూబిక్ మీటరుకు 16,000 కాలనీ-ఫార్మింగ్ యూనిట్లుగా నమోదైంది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) సూచించిన సురక్షిత పరిమితి కంటే 16 రెట్లు ఎక్కువ.

## ఇకపై పోటీ చేయను.. రాజకీయాల నుంచి తప్పుకుంటా: కామినేని శ్రీనివాసరావు

ఏపీ బీజేపీ సీనియర్ నేత, కైకలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసరావు సంచలన ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ఆయన ప్రకటించారు. రాజకీయాల నుంచి తప్పుకోవాలని ఎప్పుడో అనుకున్నానని, కానీ అందరూ కోరుకోవడంతో పాటు బలవంతం చేయడంతోనే 2024 ఎన్నికల్లో పోటీ చేశానని ఆయన అన్నారు. అనూహ్యంగా ఎవరూ ఊహించని విధంగా భారీ మెజారిటీతో విజయం సాధించానని చెప్పారు.తాను కానీ, తన కుటుంబంలో, ఎవరూ కానీ ఇకపై ఎన్నికల్లో పోటీ చేయబోమని కామినేని స్పష్టం చేశారు. రాజకీయాలకు అతీతంగా మంచి పనులు చేసి, సమాజానికి ఉపయోగపడేలా పేరు తెచ్చుకుంటానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇదే సమయంలో... నియోజకవర్గంలో అక్రమాలు, అన్యాయాలు జరిగితే ఎవరినీ ఉపేక్షించబోమని కఠిన హెచ్చరిక కూడా చేశారు.

## తెలంగాణ టూరిజాన్ని ప్రమోట్ చేసేలా సంక్రాంతి కార్యక్రమాలు

ఈ సంక్రాంతి పండుగను సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు అనుగుణంగా ఘనంగా జరుపుతున్నామని తెలంగాణ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. రాష్ట్ర టూరిజాన్ని ప్రమోట్ చేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనవరి 13 నుంచి 17 వరకు 'కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ల పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ ఫెస్టివల్‌లో 19 దేశాల నుంచి 40 మంది అంతర్జాతీయ కైట్ ఫ్లయర్స్, అదేవిధంగా మన దేశంలోని 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు.ఈ ఉత్సవంలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వీట్ స్టాల్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ షో కోసం ఏవియేషన్ అనుమతి ఇప్పటికే తీసుకున్నామన్నారు.

## ట్రంప్ గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటే..
# నాటో అంతమయినట్టే: డెన్మార్క్ పీఎం

ఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్యను యూఎస్ డెల్టా ఫోర్సెస్ బందీ చేసి అమెరికాకు తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం వారిద్దరూ అమెరికాలోని డిటెన్షన్ సెంటర్ లో ఉన్నారు. వెనెజువెలా తర్వాత ఇప్పుడు గ్రీన్‌లాండ్ పేరు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "గ్రీన్‌లాండ్ మనకు జాతీయ భద్రత కోసం అవసరం" అని మరోసారి చెప్పారు. "ఇంకో 20 రోజుల్లో గ్రీన్‌లాండ్ గురించి మాట్లాడదాం" అంటూ మరో రచ్చకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్ తీవ్రంగా స్పందించారు. "అమెరికా గ్రీన్‌లాండ్‌ను తీసుకోవాలని మాట్లాడటం అర్థరహితం. మా రాజ్యంలోని ఏ భాగాన్నీ అమెరికా ఆక్రమించే హక్కు లేదు" అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. మరీ తీవ్రంగా, "అమెరికా నాటో సభ్యదేశంపై దాడి చేస్తే అంతా ఆగిపోతుంది... నాటో కూడా ముగిసిపోతుంది" అని వార్నింగ్ ఇచ్చారు.

# మరోసారి ఆసుపత్రిలో అడ్మిట్ అయిన సోనియాగాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ మరోసారి అనారోగ్యానికి గురయ్యారు. తీవ్రమైన దగ్గు, శ్వాసకోశ సమస్యలతో ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి స్థిరంగా ఉంది. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆసుపత్రి వర్గాలు స్పష్టం చేశాయి. సీనియర్ పల్మోనాలజిస్ట్ (ఊపిరితిత్తుల నిపుణుడు) నేతృత్వంలోని వైద్య బృందం ఆమెకు చికిత్స అందిస్తోంది. ఢిల్లీలో గత కొన్ని రోజులుగా వాయు కాలుష్యం చాలా ఘోరంగా ఉంది. దీని కారణంగానే ఆమె అనారోగ్యానికి గురైనట్టు వైద్యులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. గతంలో కూడా ఆమె శ్వాసకోశ సమస్యలతో బాధపడ్డారు. గత డిసెంబర్ లో సోనియా 79వ పుట్టినరోజును జరుపుకున్నారు. మరోవైపు, సోనియా ఆసుపత్రిలో చేరారన్న వార్తతో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు గురవుతున్నాయి. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంకోవైపు, సోనియా ఆరోగ్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు.

## జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఇక నుంచి
# ఈ స్టేషన్ లోనూ ఆగుతుంది!

అమరావతి: తూర్పు గోదావరి జిల్లా అనపర్తి వాసుల కోరిక నెరవేరింది. విశాఖపట్నం-లింగంపల్లి మధ్య నడిచే జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ (12805/12806) ఇకపై అనపర్తి రైల్వే స్టేషన్‌లోనూ ఆగనుంది. ఈ రైలు హాల్టింగ్‌ను మంగళవారం రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు రైలుకు పచ్చ జెండా ఊపి సాగనంపారు. అంతకుముందు కూటమి శ్రేణులు, స్థానిక ప్రజలు భారీ ర్యాలీగా రైల్వే స్టేషన్‌కు చేరుకుని సంబరాలు జరుపుకున్నారు. అనపర్తిలో పది రోజుల ముందే సంక్రాంతి పండుగ వచ్చినంత ఆనందంగా ఉందని నేతలు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో ప్రజలు తమను అడిగిన మొదటి కోరిక జన్మభూమి హాల్టింగ్ అని, దానిని గెలిచిన ఏడాదిన్నరలోనే నెరవేర్చామని తెలిపారు. ఈ విజయం ప్రధాని నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ల సహకారంతోనే సాధ్యమైందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ఏళ్లనాటి డిమాండ్ నెరవేరడంపై ఈ ప్రాంత ప్రజలు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కవిత కాంగ్రెస్‌లో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు: మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్య

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత కాంగ్రెస్ పార్టీలో చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. గతంలో దానం నాగేందర్, కడియం శ్రీహరి వంటి నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని అనుకోలేదని, కానీ వారు వచ్చారని చెప్పారు. కవిత కూడా కాంగ్రెస్ పార్టీలోకి వస్తే ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న రంగారెడ్డి

తనకు మంత్రి పదవి ఇవ్వాలని మల్‌రెడ్డి రంగారెడ్డి కోరారు. తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే పార్టీకే నష్టం జరుగుతుందని అన్నారు. పార్టీ పెద్దలు తన విషయంలో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. రెండు కోట్ల మంది ప్రజలు ఉన్న జిల్లాకు ఇంతవరకు మంత్రి పదవి ఇవ్వలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా పేరు మారుస్తారనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో మల్‌రెడ్డి స్పందిస్తూ, పేరు మార్పు తనకు ఇష్టం లేదని అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎన్ని మున్సిపాలిటీలు అయినా చేసుకోవచ్చని, జిల్లా పేరు మాత్రం మార్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ పరిసరాల్లో రియల్ ఎస్టేట్ ఊపందుకుందని, భూముల ధరలు పెరుగుతాయనే ఉద్దేశంతో ఎవరూ అమ్ముకోవడానికి ఆసక్తి చూపడం లేదని ఆయన తెలిపారు.

## తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు లైన్ క్లియర్ అయ్యింది. తెలంగాణ శాసనసభలో మున్సిపల్ చట్ట సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. 2019 మున్సిపల్ చట్టంలో కీలక మార్పు చేస్తూ బిల్లుకు సభ్యులు ఆమోదం తెలిపారు. ఓటర్ల జాబితా సవరణకు 60 రోజుల ముందే సమాచారం ఇవ్వాలన్న నిబంధన తొలగించారు. దీంతో భారత ఎన్నికల సంఘానికి ముందస్తు సమాచారం అవసరం ఇక లేదు. ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియ ప్రారంభం కాగా, ఈ నెల 10న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది. చట్ట సవరణతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతం కానుంది. ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వానికి పూర్తి వెసులుబాటు వచ్చింది. కాగా, మున్సిపల్ ఎన్నికల దిశలో అడుగులు వడివడిగా పడుతున్నాయి. ఈ నెలలోనే ఎన్నికలకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాలని, ఫిబ్రవరిలో ఈ ఎన్నికలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంక్రాంతికి ముందు లేదంటే ఆ తర్వాత కచ్చితంగా షెడ్యూల్ ప్రకటించి ఆ వెనువెంటనే నోటిఫికేషన్ ఇవ్వడానికి రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ నెల 11న లేదంటే 20న షెడ్యూల్ ప్రకటించే అవకాశాలున్నాయి. ఫిబ్రవరి రెండు లేదా మూడో వారంలోగా ఎన్నికల తతంగాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించింది.

# బ్లోఅవుట్ ప్రమాదం.. సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి: బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండలో జరిగిన బ్లోఅవుట్ ప్రమాదంపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఆ ప్రాంతంలో ప్రస్తుత పరిస్థితులను ఉన్నతాధికారులు ఆయనకు వివరించారు. గ్యాస్ లీకేజీని అరికట్టేందుకు, ప్రజల రక్షణకు వివిధ విభాగాలు తీసుకుంటున్న చర్యలను హోంమంత్రి అనిత, సీఎస్ విజయానంద్, ఇతర అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతారని.. వారికి ఎప్పటికప్పుడు వాస్తవ పరిస్థితి వివరించి అండగా నిలవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమస్య పూర్తిగా తీరే వరకు ఇళ్లు, ఊళ్లు వదిలిన వారు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందన్నారు. మంటల కారణంగా కొబ్బరి చెట్లు కాలిపోయిన వారికి పరిహారం అందించాలని ఆదేశించారు. మంటలను అరికట్టేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవసరమైన ఏజెన్సీల సాయాన్ని తీసుకోవాలని సూచించారు. అక్కడ సాధారణ పరిస్థితి నెలకొల్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం పరంగా పూర్తి సహకారం అందించాలని చెప్పారు. భవిష్యత్తులో ఈ తరహా ఘటనలు జరగకుండా ఓఎన్జీసీ సహా ఇతర భాగస్వామ్య సంస్థలతో త్వరలో సమావేశం నిర్వహించాలని చంద్రబాబు ఆదేశించారు.

## ఇక్కడే ఉంటా.. దమ్ముంటే వచ్చి నన్ను పట్టుకో..
# ట్రంప్‌కు కొలంబియా అధ్యక్షుడి సవాల్

ఢిల్లీ: వాషింగ్టన్, బొగొటా మధ్య ఉద్రిక్తతలు శరవేగంగా పెరుగుతున్నాయి. వెనిజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఇప్పుడు కొలంబియా వంతు వచ్చిందన్నట్లుగా పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన తీవ్ర వ్యాఖ్యలకు కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో ఏకంగా "నన్ను వచ్చి పట్టుకో. నేను ఇక్కడే ఎదురుచూస్తున్నా" అంటూ బహిరంగ సవాల్ విసిరారు. గత వారాంతంలో మదురో అరెస్ట్‌ను ఓ పెద్ద విజయంగా అభివర్ణించిన ట్రంప్, ఇప్పుడు తన దృష్టిని కొలంబియా వైపు మళ్లించారు. కొలంబియా కూడా 'చాలా అనారోగ్యంతో' ఉందని, 'కొకైన్ తయారుచేసి అమెరికాకు అమ్మే ఓ అనారోగ్యకర వ్యక్తి' దేశాన్ని నడిపిస్తున్నారని పెట్రోను ఉద్దేశించి తీవ్రంగా విమర్శించారు. "అతనికి కొకైన్ మిల్లులు, ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఇదంతా ఎక్కువ కాలం సాగదు" అని ట్రంప్ హెచ్చరించారు. కొలంబియాలో కూడా అమెరికా ఆపరేషన్ ఉంటుందా? అని విలేకరులు అడగ్గా, "నాకు ఇది మంచి ఆలోచనలాగే ఉంది" అని బదులిచ్చారు. ట్రంప్ వ్యాఖ్యలపై సోమవారం పెట్రో 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఘాటుగా స్పందించారు. మరోవైపు కొలంబియా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. చర్చలు, సహకారం, పరస్పర గౌరవం ఆధారంగా ఇతర దేశాలతో సంబంధాలు కోరుకుంటున్నట్లు తెలిపింది. యాక్సియోస్ కథనం ప్రకారం ఈ పరిణామాలపై వైట్‌హౌస్ ప్రతినిధి అన్నా కెల్లీ స్పందించారు. ఈ ప్రాంతంలో అమెరికా పట్టు బిగించి, వలసలను, డ్రగ్స్ ప్రవాహాన్ని అరికట్టే భద్రతా ప్రణాళికలో ఈ చర్యలు భాగమేనని తెలిపారు. "ప్రతి ఏటా వేలాది మంది అమెరికన్ల మరణానికి కారణమవుతున్న మాదకద్రవ్యాల నుంచి మాతృభూమిని రక్షించుకోవడానికి అధ్యక్షుడి వద్ద అనేక మార్గాలున్నాయి" అని ఆమె పేర్కొన్నారు. గత అక్టోబర్‌లోనే డ్రగ్స్‌తో సంబంధాలున్నాయనే ఆరోపణలతో ట్రంప్... పెట్రో, ఆయన కుటుంబంపై ఆంక్షలు విధించారు. అయితే పెట్రో ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నారు. తన హయాంలో 'ప్రపంచ చరిత్రలోనే అతిపెద్ద కొకైన్ స్వాధీనం' జరిగిందని స్పష్టం చేస్తున్నారు.

## ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం వినతి పత్రం అందజేసిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో జాతీయ రహదారి బి టి ఎస్ వద్ద44 అండర్ పాస్ బ్రిడ్జి భారీ వాహనాలు వెళ్ళుటకు వీలుగా నిర్మాణం చేపట్టడం మంజూరు పై జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ కు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ సమక్షంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ వినతి పత్రం అందజేశారు. దీనికి ఎంపీ సురేష్ షట్కర్ సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయం చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, పండ్ల రాజు, మాజీ ఎంపీటీసీ నల్లపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రియుడి మోజులో పడ్డ మహిళ బీమా డబ్బుల కోసం భర్త హత్య....



**నిజామాబాద్ జనవరి 7. (అఖండభూమి న్యూస్):** భర్త హత్య చేసిన ఘటనలో కొత్త మలుపు. భర్త పల్లటి రమేష్ పై రెండు కోట్లకు పైగా జీవిత బీమా. జీవిత బీమా డబ్బుల కోసమే పక్కా పథకం చేసిన భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని భావించిన సౌమ్య, దిలీప్ లు తమకు అడ్డుగా వస్తున్న రమేష్ ను అడ్డు తొలగించుకుని, జీవిత బీమా డబ్బులతో పారిపోవడానికి పక్క పథకానికి వ్యూహరచన చేశారు. బీమా డబ్బుల కోసం సహజ మరణం గుండెపోటుగా చిత్రీకరించారు. నిద్ర మాత్రలు ఇచ్చి, భర్త గొంతు నడిమి హత్య చేసి, అర్ట్ హేటాకుగా నమ్మించిన భార్య సౌమ్య. మృతుడి తమ్ముడి ఫిర్యాదుతో శవానికి రీపోస్టు మార్టం, పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. విచారణలో హత్య చేసినట్లు అంగీకరించిన భార్య సౌమ్య, ప్రియుడు దిలీప్ లు.....

## పీవీ ఎల్ వి-సి 62 ప్రయోగం: కౌంట్ డౌన్ కు సర్వం సిద్ధం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీ హరికోట భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (xూ=ూ) ౕూూం- జ62 మిషన్ ప్రయోగానికి సిద్ధమైంది. 2026జనవరి 12న ఉదయం 10:17 గంటలకు శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం మొదటి ప్రయోగ వేదిక నుంచి ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ఈ చారిత్రాత్మక ఘట్టాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే వారు ఇస్రో అధికారిక వెబ్సైట్లో ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా లాంచ్ వ్యూ గ్యాలరీ టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చు.

## ఉపాధ్యాయుడిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా

-ఉపాధ్యాయుడిపై విచారణ చేస్తున్నట్లు సమాచారం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, జక్రాన్ పల్లి మండలం సికింద్రాబాద్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ చదువు, విద్యాబుద్ధులు నేర్పే గురువు పదో తరగతి చదువుతున్న చాట్ల సంధ్య అనే విద్యార్థినిని ప్రేమ పాటలు నేర్పించి ప్రేమ వివాహం చేసుకున్న మదనం రాములు పై మొదటి భార్య కాశి పాక మధులత తనకు, పిల్లలకు అన్యాయం చేసి మరో అమ్మాయిని పెళ్లి చేసుకున్న భర్త రాములు పై చర్యలు తీసుకొని భర్త రాములుతో తనకు ప్రాణహని ఉందని, రక్షణ కల్పించి, న్యాయం చేయాలని మంగళవారం ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవన్ లో విలేకరుల సమావేశంలో వేడుకుంది. ప్రేమ వివాహం చేసుకున్న భర్త రాములు తిరిగివచ్చిన ఆయనతో కలిసి ఉండడానికి మధులత ససేమిరా అంటుంది, బుధవారం అనేక పత్రికల్లో వచ్చిన కథనాలకు ఉపాధ్యాయుడు రాములు పై విచారణ జరుగుతున్నట్లు తెలిసింది.

**శాఖపరమైన చర్యలు తీసుకుంటారని సమాచారం**

ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ హిందూ సంప్రదాయాలకు విరుద్ధంగా లీగల్ గా విడాకులు తీసుకోకుండానే భార్యకు తెలియకుండా మరో వివాహం చేసుకున్న భర్త మదనం రాములు పై శాఖపరమైన చర్యలు తీసుకుంటారని జోరుగా చర్చ జరుగుతోంది. విద్యార్థినిని పెళ్లి చేసుకోవడం పట్ల ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి. ఉపాధ్యాయ వృత్తికే మచ్చ తెచ్చిన రాములు పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి.

## తప్పులుగా ఉన్న ఓటర్ లిస్టును సరిచేసి సరైన జాబిత విడుదల చేయాలని ఆర్టీవో కు మెమోరాండం




**బెల్లంపల్లి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు ధార కళ్యాణి ఆధ్వర్యంలో బుధవారం ఓటర్ లిస్టులో సవరణ కొరకు సబ్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల మున్సిపల్ అధికారులు ఏదైతే ఎన్నికల కొరకు ఓటర్ లిస్ట్ ను విడుదల చేసిందో ఆ ఓటర్ లిస్టులో అనేక తప్పులనేది ఉండడం జరిగిందన్నారు. ఒక వార్డులో ఉన్న వారిని ఇంకొక వార్డులో,అవార్డు వాళ్ళని పక్క వార్డులో ఓటర్ జాబితాలో జమ చేశారన్నారు. అంతేకాకుండా అనేక వార్డులలో చనిపోయిన వారిని కూడా ఇప్పటివరకు తొలగించలేదని,అలాగే అనేక సంవత్సరాలుగా ఇక్కడి నుంచి వెళ్లిపోయిన వారిని కూడా తొలగించాలని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ సీనియర్ నాయకులు గంపల చంద్రమౌళి జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల మోహన్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్ పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత బాసబోయిన యుగేందర్ గంధం అనిల్ సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి మాజీ ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు కనకం శ్రీనివాస్ ఏరోజు శ్రీనివాస్ కోదాటి కళావతి జంగంపల్లి సాగర్ గోమాస రాజేష్ పుల్లె ప్రశాంత్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## కుమ్మరి మఠం అభివృద్ధి కోసం కృషి చేయాలి

కుమ్మరి సంఘం నాయకుల పిలుపు....





**ఆలేరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కోరంపాక గ్రామంలో శాలివాహన మటన్ (కుమ్మరి మఠం) లో బుధవారం నాడు కుమ్మరి సంఘం నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కుమ్మర సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఆలేరు మండల అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ లు మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కడా లేనటువంటి 22 కులాలకు చెందిన 22 మఠాలు కొలనుపాక గ్రామంలో ఉన్నాయని చెప్పారు. అందులో కుమ్మర మఠం ఒకటి అని అన్నారు. ఈ మఠాలు శిథిలవస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఈ మఠాలను అభివృద్ధి చేసి, భవిష్యత్తు తరాలకు అందించాలని డిమాండ్ చేశారు. కుమ్మర కుల సామాజిక వర్గానికి చెందిన ప్రతి ఒక్కరూ తమకు తోచిన సహాయాన్ని అందించి, కుమ్మర మఠం అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గంగాధరి పరమేష్, మండల గౌరవ అధ్యక్షులు ఇస్తారి, మండల ఉపాధ్యక్షులు శనిగరం హరీష్, ప్రధాన కార్యదర్శి జివిలిక్కపల్లి సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు కొరుటూరి బాలరాజ్, నాయకులు బిక్షపతి, తేరాల నరసింహులు, రాజకీయ విభాగం నాయకులు కొరుటూరి సతీష్, యువజన విభాగం నాయకులు అడ్లూరి భాస్కర్, నాయకులు గంగాధరి సత్తయ్య, ఆలేరు పట్టణ అధ్యక్షులు కొరుటూరి ఉపేందర్, గ్రామ శాఖల అధ్యక్షులు తేరాల సిద్ధులు, కొడపాక నాగరాజు, కట్కూరి రవి, కొరటూరి సిద్ధులు, గంగాధరి శ్రీనివాస్, నిడిగొండ ఆంజనేయులు, తాడూరి లక్ష్మయ్య, తేరాల ఇస్తారి, కోలనుపాక కుమ్మర సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## విద్యార్థుల భవిష్యత్తుకు శాస్త్రీయ విద్యా విధానం, ఉన్నత విలువలను నేర్పించాలి









ప్రజా సంఘాల నాయకులు....

**భువనగిరి జనవరి 7. (అఖండభూమి న్యూస్):** తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం శాస్త్రీయ విద్యను అందించేందుకు పాలక ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని సీనియర్ పాత్రికేయులు సామ మల్లారెడ్డి, దళిత ఐక్యవేదిక అధ్యక్షులు బట్టు రామచంద్రయ్యలు అన్నారు. మంగళవారం రాత్రి పూలే, అంబేద్కర్ మ్యారేజ్ సెంటర్ నిర్వాహకులు బానోతు భాస్కర్ ఝాన్సీల కుమారుడు రాజన్ రాథోడ్ ప్రత్యామ్నాయ జన్మదిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాజన్ రాథోడ్ జన్మదిన నూతన వరవడికి శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ కార్యక్రమం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అవుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తుకు కుటుంబం నుండే బాటలు వేసేందుకు, మానవ విలువలు, శాస్త్ర, సాంకేతిక, సామాజిక అంశాలు ప్రధానంగా అలవర్చుకునే విధంగా తయారు చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రుల దేనిని సూచించారు. ప్రస్తుత పాఠ్యాంశాల ప్రకారం ఏడవ తరగతి నుండి అనేక అంశాలు సామాన్య శాస్త్రం ద్వారా బోధించ బడతాయని వివరించారు. మన కుటుంబాలు, చుట్టుపక్కల ఉన్న మూఢనమ్మకాలు, ఆచారాలు పిల్లలపై ప్రభావాన్ని చూపుతాయని చెప్పారు. అలాంటి ఆచారాల పట్ల పిల్లలను అప్రమత్తంగా తల్లిదండ్రులను కోరారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులతో పాటు పాలక ప్రభుత్వాలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని బానోతు భాస్కర్ నాయక్ సమన్వయం చేయగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నరసింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, పూలే, అంబేద్కర్ మ్యారేజ్ సెంటర్ నిర్వాహకులు దొడ్డి యాదగిరి, సురుపంగా శివలింగం, ఏఈ సాయి కృష్ణ, సామాజిక ఉద్యమ నాయకులు ఎస్.కె హమీద్, బర్రె సుదర్శన్, ముగ్గంపల్లి సర్పంచ్ నరేష్, పడిగల ప్రదీప్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇటుకల దేవేందర్ మాదిగ, వివిధ సామాజిక నాయకులు హరికృష్ణ, ఆర్ శ్రీనివాస్, విద్యుత్ బిసి సంఘం నాయకులు నాగారం శంకర్, అందే సాయి, తదితరులు పాల్గొన్నారు.....

## 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఉ ఇన్స్పైర్ ప్రాజెక్ట్ ప్రదర్శనకు విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా ప్రారంభం









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన ఇన్స్పైర్ ప్రాజెక్టు ప్రదర్శనకు కామారెడ్డి పట్టణంలోని విద్యానికేతన్ పాఠశాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మహమ్మద్ అలీ షబ్బీర్ ఎంపీ సురేష్ షట్కర్ గారు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిలు ప్రారంభించారు. రాష్ట్రంలోని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకతను పెంపొందించాలనే లక్ష్యంతో నిర్వహించిన 53వ రాష్ట్రస్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన , ఇన్స్పైర్ ప్రాజెక్టుల ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను ప్రశంసించిన అతిథులు, భవిష్యత్ దేశ నిర్మాణంలో శాస్త్ర సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయ సుస్థిరత అంశంలో ఆధునిక సాగు పద్ధతులు, నీటి పొదుపు సాంకేతికతలను ప్రదర్శించారు. వ్యర్థ పదార్థాల నిర్వహణ ఉ ప్లాస్టిక్కు ప్రత్యామ్నాయాలు అంశంలో పర్యావరణానికి హాని కలగని పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు. అలాగే హరిత ఇంధనంపై సౌర, గాలి విద్యుత్ నమూనాలు, శాస్త్ర సాంకేతికతలో నూతన పోకడలు, గణిత నమూనాలు, ఆరోగ్యం , పరిశుభ్రత, నేటి పర్యావరణ పరిరక్షణ నిర్వహణ వంటి అంశాలపై రూపొందించిన ప్రాజెక్టులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మహమ్మద్ షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ. విద్యార్థులు చిన్న వయసు నుంచే ఆవిష్కరణలు, పరిశోధనలపై ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. బాల వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీస్తాయి. చిన్న వయసులోనే శాస్త్రీయ ఆలోచన అలవడితే భవిష్యత్‌లో వారు గొప్ప శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలుగా ఎదుగుతారు. నేడు విద్యార్థులు రూపొందిస్తున్న ఈ నమూనాలు రేపటి దేశాభివృద్ధికి పునాదులుగా మారతాయి. వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, హరిత ఇంధనం వంటి అంశాలపై విద్యార్థులు చూపుతున్న ఆసక్తి అభినందనీయం. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి, పరిశోధనలకు ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తూనే ఉంటుంది" అని అన్నారు. అదేవిధంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారు మాట్లాడుతూ. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం లేకుండా దేశం ముందుకు సాగదు. ఇన్స్పైర్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థుల్లో పరిశోధన దృక్పథం పెంపొందించడం శుభపరిణామం.గ్రామ స్థాయిలో పుట్టిన అబ్దుల్ కలాం ను ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ..జీవితంలో గొప్ప విజయాలు సాధించాలని అన్నారు. గ్రామీణ స్థాయి నుంచి ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిదీ. కేంద్ర ప్రభుత్వం విద్యా, శాస్త్ర పరిశోధన రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ఈ అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, మాజీ ఎంపీపీ నర్సింగరావు, మాజీ గ్రంథలయ చైర్మన్ పున్న రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, శాస్త్ర నిపుణులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లల చదువుల కోసం ఫోన్లు, టీవీల బందు




**బీడ్ జనవరి 7. (అఖండభూమి న్యూస్):** మహారాష్ట్ర లోని బీడ్ జిల్లాలో గల నాగపూర్ గ్రామంలో ప్రతిరోజు రాత్రి 7 గంటలకు సైరన్ మోగుతుంది. ఆ సైరన్ మోగిన వెంటనే గ్రామంలోని ప్రతి ఇంట్లోని టీవీలను, ఫోన్లను స్విచ్ ఆఫ్ చేస్తారు. ఇలా రెండు గంటల పాటు టీవీలను, ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయడం ద్వారా తమ పిల్లలు చదువుకు ప్రాధాన్యత ఇస్తారని గ్రామస్తులు సంయుక్తంగా తీసుకున్న నిర్ణయం. చాలామంది విద్యార్థులు మొబైల్ ఫోన్ వ్యసనం కారణంగా సరిగ్గా చదువుకు ప్రాధాన్యతఇవ్వకపోవడంతో పాటు ఎక్కువసేపు ఫోన్లో సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ ను చూస్తూ, చదువుకునే సమయాన్ని వృధా చేస్తున్నారని గమనించిన గ్రామస్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫోన్లకు విద్యార్థులు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో వారి చదువులు కాస్త అటకెక్కకుండా ఉండేందుకు గ్రామస్తులు ఇలాంటి వినూత్న నిర్ణయాన్ని తీసుకున్నారు. ఈ నిబంధనలను అమలు చేసేందుకు కఠిన నిర్ణయాలే అమలు చేయడం విశేషం....

## సత్యనారాయణను కలిసిన చందు



**ఆలేరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** మానకొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం చైర్మన్గా నియమితులైన సందర్భంగా బుధవారం నాడు హైదరాబాదులోని ఆయన నివాసంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు క్యాసగల్ల చందు మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ సత్యనారాయణ నాయకత్వంలో ఎస్సీ విభాగం అభివృద్ధి చెందుతుందని ఆశభావం వ్యక్తం చేశారు....

## గాలిపటాల ఎగురవేత ఉ విద్యుత్ భద్రతా అవగాహన




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** విద్యుత్ లైన్లు, స్తంభాలు లేదా ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయకండి. నైలాన్ దారం / చైనీస్ మాంజా వాడకండి ఉ ఇది అత్యంత ప్రమాదకరం. విద్యుత్ తీగలపై చిక్కుకున్న గాలిపటాలను తీయడానికి ప్రయత్నించకండి.గాలిపటం విద్యుత్ లైన్లపై చిక్కుకుంటే: ఆ ప్రాంతానికి దూరంగా ఉండండివెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వండితీగను లాగడానికి లేదా తాకడానికి ప్రయత్నించకండి పిల్లలను విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లకు దూరంగా ఉంచండి. వర్షం లేదా తడి పరిస్థితుల్లో గాలిపటాలు ఎగరవేయకండి.అత్యవసర పరిస్థితుల్లో కాల్ చేయండి: 1912 ముఖ్యమైన సందేశంచిన్న పొరపాటు కూడాతీవ్ర ప్రమాదాలకు లేదా ప్రాణ నష్టానికి దారితీయవచ్చు.విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.సురక్షితంగా గాలిపటాలు ఎగరవేయండి ఉ విద్యుత్ లైన్లకు దూరంగా ఉండండి.

## కుల వివక్షతకు బలైన జూనియర్ వైద్యురాలు




**గద్వాల జనవరి 7. (అఖండభూమి న్యూస్):** కుల రక్కసికి ఓ జూనియర్ డాక్టర్ బలయింది. గద్వాల జిల్లాకు చెందిన లావణ్య చిన్నతనం నుండే అన్నిట్లో ముందుండేది. సిద్దిపేట జిల్లాలోని మెడికల్ కాలేజీలో ఇంటర్షిప్ చేస్తోంది. సికింద్రాబాద్ కు చెందిన ప్రణయ్ తేజ్ అనే యువకుడిని ప్రేమించగా అతడు తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఇటీవల కులాలు వేరైనా సాకు చెప్పడంతో ఆమె పైజన్ ఇంజక్షన్ తీసుకుంది. ఆమె రాసిన సూసైడ్ నోటు ఆధారంగా ప్రనైని పోలీసులు అదుపులోకి తీసుకొని, అట్రాసిటీ కేసు నమోదు చేశారు.....

## డి ఆర్ డి ఓ డైరెక్టర్ ను సన్మానించిన భువనగిరి ఎంపీ చామల






**ఆలేరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా రాజపేటకు చెందిన ఓ రైతు కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ అంకతి రాజు (డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ లాబరేటరీ) 17వ డైరెక్టర్ గా పదవి చేపట్టడాన్ని హర్షిస్తూ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి బుధవారం నాడు డాక్టర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి గర్వకారణమైన అత్యున్నతమైన డిఆర్డిఓ డైరెక్టర్ పదవికి ఎదగడం ఎంతో గర్వకారణమని అన్నారు. డాక్టర్ రాజు నేటి యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తారని చెప్పారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని మరింతమంది అత్యున్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షంచారు....

## వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న క్యామ











**ఆలేరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని తారామతి పేట్ గ్రామ మాజీ సర్పంచ్ మూల చంద్రయ్య గౌడ్ కుమారుడు మూల నరేందర్ గౌడ్ మరణించిన విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం బుధవారం నాడు నరేందర్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు సిద్దాల దశరథ కురుమ సంఘం నాయకులతో కలిసి కామ మల్లేశంను ఆహ్వానించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని ముచ్చర్ల గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముచ్చర్ల కురుమ సంఘం నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కురుమ సంఘం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జనవరి 19న జరిగే నిరసన సభకు అన్ని వర్గాల ప్రజలు తరలి రావాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి మల్లేశం....

**తుర్కపల్లి జనవరి 7. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్లను, జి రాంజీ చట్టాన్ని, విద్యుత్ సవర్ణ చట్టం, విత్తన బిల్లులను వెంటనే విరమించుకొని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే నిరసన సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. బుధవారం నాడు తుర్కపల్లి మండలంలోని రస్తాపూర్, తిరుమలాపురం పెద్ద తండా, బబ్బు నాయక్ తండా, రామపురం తండా, తుర్కపల్లి మండల కేంద్రంలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి, కార్మికుల శ్రమను దోచుకునేందుకు ఎనిమిది గంటల నుండి 12 గంటలకు పెంచుతూ కార్మికుల హక్కులను కాలరాసి, యాజమాన్యాలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని అన్నారు. కార్మిక వర్గానికి నష్టదాయకంగా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయించి, రాష్ట్రాలు 10 శాతం భరించేవని గుర్తు చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జి.రాంజీ చట్టం ద్వారా కేంద్ర ప్రభుత్వం



అరవై శాతం నిధులు కేటాయిస్తూ, రాష్ట్రాలపై 40 శాతం భారం వేసే, ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నదని మండిపడ్డారు. విద్యుత్ సవర్ణ బిల్లు పేరుతో సబ్సిడీ పొందుతున్న రైతులకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. విత్తన సవరణ చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్రంలో పండిన పంటలకు గిట్టుబాటు ధర రాకుండా దిగుమతికి ప్రాధాన్యత కల్పిస్తూ, ఇక్కడ రైతులను దివాలా తీసే విధంగా చట్టం సవరణ చేశారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ జనవరి 19న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న



నిరసన సభ, ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ నూతన గ్రామ సమన్వయ కమిటీల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముస్తాపూర్ సమన్వయ కమిటీ కన్వీనర్ గా పల్లెపాటి లక్ష్మ నరసయ్య, కో కన్వీనర్ గా శ్యామల, తిరుమలాపూర్ కన్వీనర్ గా కే సునీత, కో కన్వీనర్ గా సంతోష్ గౌడ్, పెద్ద తండా కన్వీనర్ గా మల్లేశం, తుర్కపల్లి కన్వీనర్ గా సామల రాజు, కో కన్వీనర్ గా కోట లావణ్య, రాంపురం కన్వీనర్ గా జ్యోతి, బట్టు నాయక్ తండా కన్వీనర్ గా బాత్యా నాయకులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఐలయ్య



**యాదగిరిగుట్ట జనవరి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపల్ కేంద్రానికి చెందిన సీపీఐ రాష్ట్ర నాయకుడు, గోదా శ్రీరాములు సోదరుడు గోదా పెంటయ్య (సత్యనారాయణ) మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బుధవారం నాడు పెంటయ్య నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన సుడుగు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డిల మాతృమూర్తి సుడుగు పుష్పమ్మ మరణించిన విషయం తెలుసుకున్న ఆయన పుష్పం నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## ఆరుట్ల దంపతుల పోరాట పతిమను మరువలేము







**ఆత్మకూర్ ఎం జనవరి 7. (అఖండభూమి న్యూస్):** నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం నవాబులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆరుట్ల దంపతుల పోరాటపటిమను యావత్ తెలంగాణ జాతి ఎన్నటికీ మరువదని భువనగిరి ఎమ్మెల్యే చామల కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి ప్రభాకర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. బుధవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండల కేంద్రంలో బాలబాలికల ఉన్నత పాఠశాలలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు డాక్టర్ ఆరుట్ల కమలాదేవి, రామచంద్రారెడ్డి ఇలా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం స్థాయి క్రీడా పోటీలను 2025, 2026 సందర్భంగా వారు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. అనంతరం వారు జరిపిన పోరాటాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మ, క్రీడాల నిర్వాహకులు ఆరుట్ల సుశీల దేవి, శ్రీకాంత్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## ద్విచక్ర వాహనదారుల భద్రతే లక్ష్యంగా నో హెల్మెట్ - నో పెట్రోల్...!

చండూరు ఎస్.ఐ. ఎన్.వెంకన్న

ప్రతినిధి కురుపాటి గణేష్




**చండూరు మండలం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ద్విచక్ర వాహనదారుల భద్రతే లక్ష్యంగా వారి ప్రాణాలను పరి రక్షించేందుకే జిల్లా ఎస్పీ. శరత్ చంద్ర పవర్ వినూత్నంగా నో హెల్మెట్- నో పెట్రోల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీనిని ప్రతి వాహనదారుడు పాటించి సురక్షితంగా ఉండాలని చండూరు ఎస్. ఐ. ఎన్. వెంకన్న పిలుపునిచ్చారు. బుధవారం నుండి జిల్లాలో ఈ కార్యక్రమ ప్రారంభాన్ని పురస్కరించుకొని చండూరు మండల పరిధిలోని పలు పెట్రోల్ బంకుల వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కల్పించారు..ఈ కార్యక్రమ ప్రాధాన్యత అంశాలను ఎస్. ఐ. ఎన్.వెంకన్న వివరించారు. పెట్రోల్ బంక్ సిబ్బందికి కూడా హెల్మెట్ లేకుండా వచ్చే వారికి కచ్చితంగా పెట్రోలు పోయావద్దని ఆదేశించారు. ఒకవేళ వాహనదారులు ఎవరైనా హెల్మెట్ లేకుండా వచ్చి పెట్రోల్ కోసం సిబ్బందిపై ఒత్తిడి తెస్తే సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విలువైన మనిషి ప్రాణాలను ప్రమాదాల బారిన పడకుండా నివారించేందుకు ప్రతి ఏటా జనవరిలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మన అందరి ప్రాణాల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి ద్విచక్ర వాహనదారుడు సహకరించి ప్రమాదరహిత జిల్లాగా నిలిపేందుకు కృషి చేయాలని ఆయన కోరారు..

## గ్రామ సభలో పారిశుద్ధ్య కార్మికునికి నివాళులు




**యాదగిరిగుట్ట జనవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపురం గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలలో బుధవారం నాడు శ్రమదాన కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా గ్రామసభ గ్రామపంచాయతీ కార్యదర్శి అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సర్పంచ్ మంగ సత్యనారాయణ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు గ్రామంలోని మౌలిక సమస్యలపై చర్చించారు. మౌలిక సమస్యల పరిష్కారం కోసం ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతామని సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు. గత 15 సంవత్సరాల నుండి ప్రజాసేవ చేసే పారిశుద్ధ్య కార్యక్రమాలలో పాల్గొని, ఉత్తమ పారిశుధ్య కార్మికుడిగా ప్రజల మండలాలు పొందిన బెల్లం లక్ష్మనరసయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించిన సందర్భంగా గ్రామ సభ లక్ష్మనరసయ్యకు నివాళులు అర్పించింది. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు....

## వంటగదిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల









**యాదగిరిగుట్ట జనవరి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నూతనంగా నిర్మించిన వంటగదిని బుధవారం నాడు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితేనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ వంటగది ద్వారా మధ్యాహ్న భోజన పథకం మరింత సమర్థవంతంగా అమలవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాల భద్రత, సౌకర్యాల దృష్ట్యా త్వరలోనే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాల కోసం స్టేజీ నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజన నాణ్యతపై అధికారులను అడిగి తెలుసుకున్నారు, విద్యార్థులకు పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు.....

## ముల్లంగిలో చీరల పంపిణీ

-పంపిణీ చేసిన సర్పంచ్ ధర్మ పతి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నియోజకవర్గంలో మాక్లూర్ మండలంలోని ముల్లంగి గ్రామంలో గ్రామ సర్పంచ్ ధర్మపతి ప్రభుత్వం మహిళలకు పంపిణీ చేస్తున్న ఇందిరమ్మ చీరలను బుధవారం మహిళలకు పంపిణీ చేశారు. మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి సర్పంచ్ ధర్మపతి అభినందనలు తెలిపారు. చీరల పంపిణీ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్యనారాయణ గౌడ్, గ్రామ కార్యదర్శి రాము గౌడ్, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ కారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి




**సూర్యాపేట, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులకు సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలని బీసీ జేఏసీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ భద్ర బోయిన సైదులు తెలిపారు బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 10వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన తెలంగాణ ఉద్యమకారుల మహాసభకు బీసీ జేఏసీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఎందరో ఉద్యమకారుల రక్తంతో రాసిన చరిత్ర త్యాగాలతో నిండిన ఉద్యమం ఆత్మ బలిదానాలతో సాధించిన విజయం తెలంగాణ రాష్ట్ర సాధన అన్నారు. తొలి దశ,మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు సుమారుగా 1500 కుటుంబాలు అమరులయ్యారని గుర్తు చేశారు. సాధించుకున్న తెలంగాణలో ఉద్యమకారులను ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. తమ జీవితాలని పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం కొరకు పోరాడిన ఎందరో ఉద్యమకారులకు ఆర్థిక భద్రత లేక కుటుంబ జీవనాన్ని సాగించుకోలేక ఇబ్బందులకు గురి అవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని పక్షంలో రానున్న రోజుల్లో టి యు జెఏసితో కలిసి బీసీ జేఏసీ కూడా ప్రతి ఉద్యమంలో ముందుండి పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈనెల 10న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసి జిల్లా నాయకులు నాగరాజు ముత్యం నాగేంద్రబాబు శ్యామ్ యోగి నరేష్ శ్యామ్ కొమ్ము నాగయ్య ఎస్కే సయ్యద్,కట్ట రాజు, మెడబోయిన గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**మోట కొండూరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తి గ్రామానికి చెందిన వల్లపు సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సమ్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చిరబోయిన మల్లయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బోయిని ఝాన్సీ, మాజీ సర్పంచ్ ఐలి కృష్ణమూర్తి, నాయకులు బోడ అబ్బులు, నాగభూషణం, కొమురయ్య, నరసింహులు, రవి, మల్లేష్, సమ్మయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు....

## క్షత్రియ యువజన సమాజ్ 2026 క్యాలండర్ల ఆవిష్కరణ

-ఆవిష్కరించిన అధ్యక్షుడు సాత్ పూతే సంతోష్, కార్యదర్శి ధూమాని నీరజ్ లు..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఆర్మూర్ పట్టణం కింది బజారులోని లక్ష్మనారాయణ మందిరంలో క్షత్రియ యువజన సమాజ్ అధ్యక్ష కార్యదర్శులు సాత్ పూతే సంతోష్, దుమాని నీరజ్ లు 2026 క్యాలెండర్లను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షత్రియ యువజన సమాజ్ 2026 క్యాలెండర్ల ఆవిష్కరణ జరిగిందని, వీటిని తాము ఇంటింటికి పంపిణీ చేస్తామన్నారు, తమకు క్యాలెండర్ ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. యువజన సమాజ్ ఆధ్వర్యంలో రాబోయే రోజులలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ ఆవిష్కరణలో ప్రాంతీయ సమాజ్ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఖాన్దేశ్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పడాల్ గణేష్, పండిత్ ప్రేమ్, సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, యువజన సమాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ ప్రశాంత్, కోశాధికారి కర్తన్ విశాల్, ఉపాధ్యక్షుడు బచ్చేవాల్ శ్రీకాంత్, పోహార్ కిరణ్, బొచ్కర్ నిఖిల్, జిపి నిఖిల్, పండిత్ శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి ఘటడి రాజేష్, పండిత్ శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి గట్టడి రాజేష్, జీకే మణిదీప్, జెస్సు అజయ్, ఖాన్దేష్ శ్రీకాంత్, పోహార్ సాయి కిరణ్, ఆటల కార్యదర్శి బచ్చే వారు ప్రశాంత్, విద్య కార్యదర్శి క్రాంతి, సాంస్కృతిక కార్యదర్శి దొండి సాయి, వ్యాయామ కార్యదర్శి జనార్దన్ శ్రీకర్, కార్యనిర్వహణ కార్యదర్శి బచ్చేవాళ్ రెడ్డి ప్రణవ్, పండిత్ నిఖిల్, క్షత్రియ సమాసభ్యులు, యువజన సమాజ్ సభ్యులు, ఉన్నారు.

## తెలంగాణ గిరిజన ఉపసర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బానోతు సురేష్ నాయక్ నియామకం



**సూర్యాపేట, జనవరి 7 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు ఏ ఎఫ్ ఓ కన్సల్టెన్సీ ఆఫీస్ నందు లంబడి విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు దారావత్ బాలు నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన తెలంగాణ గిరిజన ఉపసర్పంచ్ ల సంఘం యూనియన్ కు సభ్యులకు ఘనంగా సన్మానం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి సూర్యాపేట పట్టణానికి వచ్చిన నూతనంగా ఎన్నికైన గిరిజన ఉపసర్పంచులు తెలంగాణ గిరిజన ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని రాష్ట్ర నూతన అధ్యక్షులుగా బానోతు సురేష్ నాయక్ ను ఏన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర నూతన అధ్యక్షులు బానోతు సురేష్ నాయక్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన గిరిజన నాయకులకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని పూర్తి జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ వివిధ కమిటీలు త్వరలో నిర్వహిస్తామని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ఉపసర్పచ్చులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ కమిటీ ద్వారా ఉపసర్పంచులకు సర్పంచుల లాగానే గౌరవ వేతనం ఇవ్వాలని గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించి ప్రోటోకాల్ ప్రకారం ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని విధంగా చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం ఉప సర్పంచులు అనిల్ నాయక్, రవితేజ నాయక్, నాగేశ్వరావు నాయక్, విజయ నాయక్, మోహన్ నాయక్, రామ్ సింగ్ నాయక్, ఇస్లావత్ బాలు నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

-చెక్కులను అందజేసిన మందుల బాలు..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 36 వార్డులకు సంబంధించిన 52 మందికి 11 లక్షల 85 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బాండ్లపల్లి నర్సారెడ్డి, ఖాన్దేశ్ ప్రశాంత్, తాజా మాజీ కౌన్సిలర్ సాయికుమార్, పెద్దోళ్ల భరత్ తదితరులు ఉన్నారు.

## ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షునిగా వెంకట్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**యాదగిరిగుట్ట జనవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల ఉపసర్పంచలపురం అధ్యక్షులుగా సైదాపూర్ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎవరున్నాడు మండలంలోని ఉపసర్పంచులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయనను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. అనంతరం వెంకటరెడ్డి మండల ఉపసర్పంచ్ లతో కలిసి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారంపై చర్చించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వెంకటరెడ్డిని ప్రభుత్వ విప్పు శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.....

## జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యులుగా వరలక్ష్మ నియమకం



**రాజపేట జనవరి 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన మంచాల వరలక్ష్మని జాగృతి స్టీరింగ్ కమిటీ సభ్యురాలుగా నియమిస్తూ, రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక బాధ్యతలను అప్పజెప్పారు. దశాబ్ద కాలానికి పైగా వరలక్ష్మ కల్వకుంట్ల కవితకు కుడి భుజం లా ఉంటూ, తన వెంటే ఉద్యమంలో, రాజకీయంగా, సేవా కార్యక్రమాలలో, బతుకమ్మ సంబరాలలో, ఇతర కార్యక్రమాలలో పాల్గొంటూ, నమ్మిన బంటుల ఉన్నారు. మంచాల వరలక్ష్మ శ్రీనివాస్ సేవలను గుర్తించి సముచిత స్థానం కల్పించడం పట్ల మండలంలోని అన్ని పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ, వరలక్ష్మని అభినందించారు. రాజకీయంగా మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షంచారు. స్త్రీ బాలికల సంక్షమం, స్త్రీ సాధికారతపై తన వంతు పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పడం సంతోషంగా ఉందని అన్నారు. తనకు అప్పజెప్పిన పదవికి పూర్తి న్యాయం చేస్తూ, కవిత ఆధ్వర్యంలో ముందుకు సాగుతానని అన్నారు. తనపై నమ్మకంతో సముచిత స్థానం కల్పించిన కల్వకుంట్ల కవితకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వరలక్ష్మని అభినందించిన వారిలో రాజపేట జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు ఉప్పల రమేష్, తదితరులు పాల్గొన్నారు....

## ప్రభుత్వ విప్ ను కలిసిన నాయకులు



**ఆలేరు జనవరి 7.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రానికి చెందిన బుడిగ జంగాల నాయకులు వనరాశి మార్క్, ముగ్గు వెంకటేష్, మోతి సాలయ్యలు బుధవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు....

## పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలి

టిపిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె పిలుపు....




**ఆలేరు జనవరి 7. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీని జిల్లావ్యాప్తంగా బలోపేతం చేసేందుకు నూతన అధ్యక్షులు కృషి చేయాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పల్లె శ్రీనివాస్ గౌడ్ సూచించారు. బుధవారం నాడు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఈనెగాల వెంకట్రాంరెడ్డి నియమితులు ఆయన సందర్భంగా నిర్వహించిన అభినందన సభ, పదవీ బాధ్యత స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షమ పథకాలను క్షత్రస్థాయిలో ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

అఖండ భూమి

గురువారం 08 - 01 - 2026

# నర్సాయపాలెం గంగపాలెం పొలం పిలుస్తుంది

**యర్రగొండపాలెం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలోని నర్సాయపాలెం గంగపాలెం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి కే నీరజ మాట్లాడుతూ, రబీ లో గ్రామాలలో సాగుచేసిన పంటల వివరాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా క మొక్కజొన్న మరియు పొగాకు సాగు చేస్తున్నట్లుగా రైతులు తెలిపారు. కాలానుగుణంగా పంటల మార్పిడి మరియు ప్రత్యామ్నాయ పంటలతోనే వ్యవసాయం లాభసాటిక మారుతుందని రైతులకు తెలియజేశారు. భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువులు వాడాలని సూచించారు. మన నేలలో భాస్వరం నిల్వలు పరిమితికి మించి ఉన్నాయని అందువలన భాస్వరం ఎరువును కరిగించి మొక్కకు అవసరమైన రూపంలో అందించే పాస్ఫో బ్యాక్టీరియా అను జీవన ఎరువులను వాడుకోవాలని తెలియజేశారు. చౌడు భూములకు తప్పనిసరిగా జిప్సం వేసుకోవాలని సూచించారు. సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. రైతులు పొగాకు సాగుని తగ్గించి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న మినుము సాగు చేయాలని సూచించారు.గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చు.కంపెనీల ద్వారా మొక్కజొన్న మరియు పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో మొక్కజొన్న పంటపరిశీలన చేశారు. మొక్కజొన్నలో కాండం తొలిచేపురుగు గమనించడం జరిగింది. దీని నివారణకు కార్బోఫ్యూరన్ 3%జి+ అని గుళికలను ఎకరానికి మూడు కేజీల చొప్పున కాండం సుడులు లో వేయాలని సూచించారు. వీటితో పాటుగా పేను బంక ఆశించినట్లుగా గమనించడం జరిగింది. నివారణకు డైమెథొయిట్ 2.0 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొత్తం తడిచేలా పిచికారి చేయాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కోతుల పేరట పేదల బియ్యం స్వాహా ?

వృద్ధులకు,వికలాంగులకు అందని రేషన్ ?

ముటుకుల రేషన్ డీలర్,టీడీపీ నాయకుల దోపిడీ ?

పంది కొక్కులా తింటున్న డీలర్‌పై గ్రామస్తుల ఆగ్రహం ?




**పుల్లల చెరువు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** కోతుల బెడద తీర్చుతారా గ్రామాన్ని కాపాడుతాం అంటూ గ్రామ ప్రజల నుంచి పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న దారుణ ఘటన పుల్లల చెరువు మండలం ముటుకుల గ్రామంలో వెలుగుచూసింది.గ్రామంలో కోతుల బెడద ఎక్కువైందని చెబుతూ, వాటిని తరిమివేస్తామని రేషన్ డీలర్‌తో పాటు కొంతమంది టీడీపీ నాయకులు గ్రామ ప్రజలను నమ్మబలికారు.వృద్ధులకు,వికలాంగులకు అందని రేషన్.వృద్ధులు, వికలాంగులు అన్నమో రామచంద్ర అంటున్నారు.ఈ క్రమంలో ప్రతి కుటుంబం నుంచి తమ్ వేయించుకొని బియ్యం తీసుకున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అయితే కోతుల బెడద తీరలేదూ కానీ పేదల బియ్యం మాత్రం మాయమయ్యాయి.అంతే కాదు గత నెలల్లో ప్రభుత్వం పేదల కోసం అందించే రేషన్ బియ్యాన్ని తూకంలో మోసం చేసి, కొంత బియ్యాన్ని అక్రమంగా బయటకు తరలించి విక్రయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.పేదల కడుపు కొట్టి, ప్రభుత్వ బియ్యాన్ని పంది కొక్కులా తింటూ దోచుకుంటున్నారని డీలర్‌పై గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ప్రజలకు సేవ చేయాల్సిన రేషన్ డీలర్, టీడీపీ నాయకులు ప్రజల నమ్మకాన్ని పెట్టుబడిగా మార్చుకొని అవినీతికి పాల్పడుతున్నాడు.టీడీపీ నాయకుల అండతోనే ఈ అక్రమాలు జరుగుతున్నాయి అంటూ గ్రామ ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ప్రశ్నిస్తే, సంబంధిత డీలర్ స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా తప్పించుకుంటు టీడీపీ నాయకుల పై నెట్టేప్రయత్నం చేస్తున్నారు.పేదల బియ్యం మాయం కావడం, కోతుల పేరుతో ప్రజలను మభ్యపెట్టి రేషన్ దోపిడీకి పాల్పడుతున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమా? లేక రాజకీయ రక్షణ వల్లే ఈ అక్రమాలా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.ఈ ఘటనపై తక్షణమే పౌర సరఫరాల శాఖ అధికారులు విచారణ చేపట్టి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఉద్యమానికి దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# జి.మాడుగులలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

**జి.మాడుగుల, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల మండలంలో చేపట్టిన వివిధ ప్రభుత్వ పథకాల పనులపై నిర్వహించిన సామాజిక తనిఖీలకు సంబంధించి బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 01-04-2024 నుంచి 31-03-2025 వరకు చేపట్టిన పనులపై 17వ సామాజిక తనిఖీ బృందం 20-11-2025 నుంచి 06-01-2026 వరకు జి.మాడుగుల మండలంలోని గ్రామపంచాయతీల్లో సామాజిక తనిఖీలు నిర్వహించి, వాటి తుది నివేదికను ప్రజావేదికలో సమర్పించింది. ఈ తనిఖీల్లో ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, ట్రైబల్ వెల్ఫేర్, అటవీ, ఇరిగేషన్, పింఛన్లు తదితర విభాగాలకు చెందిన మొత్తం 3,709 పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనుల్లో మస్టర్లపై కార్మికుల సంతకాలు లేకుండానే నిధులు పంపిణీ చేసిన ఘటనలు ఎక్కువగా వెలుగుచూశాయని సామాజిక తనిఖీ బృందం వెల్లడించింది. కొన్ని పనులకు సంబంధించిన రికార్డులను అధికారులు అందజేయలేదని డీఆర్‌పీలు తెలిపారు. పాలమామిడి గ్రామ పంచాయతీలో 213 పనులకు నేమ్ బోర్డులు ఏర్పాటు చేయలేదని గుర్తించారు. పని ప్రదేశాల్లో తప్పనిసరిగా నేమ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని పీడీ హెచ్చరించారు. అలాగే పాలమామిడిలో గెమ్మెలి చిన్నమ్మ మస్టర్లపై సంతకాలు లేకుండానే రూ.1,470 చెల్లింపులు జరగగా, అచ్చిబాబు, వీ.దేవిలకు మస్టర్ సంతకాలు లేకుండానే ఒక్కొక్కరికి రూ.1,650 చొప్పున చెల్లింపులు చేసినట్లు తేలింది. మస్టర్ల సంతకాలు లేకుండా చేసిన ఈ చెల్లింపులను వెంటనే రికవరీ చేయాలని ఆదేశించారు. బెంచ్ టెర్రస్, ల్యాండ్ లెవెలింగ్, వర్క్ షెడ్ పనుల్లో కొలతల్లో తేడాలు ఉన్నట్లు తనిఖీల్లో బయటపడింది. పని పూర్తయ్యాక రసీదులు ఇవ్వకపోవడం, జాబ్ కార్డుల అప్డేషన్ లేకపోవడంపై పీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పని ప్రదేశాల్లో కనీస సదుపాయాలు కల్పించని ఘటనలు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. జి.మాడుగుల మండలంలో సెరికల్చర్ ద్వారా మొక్కలు నాటినట్లు రికార్డుల్లో ఉన్నప్పటికీ, పని ప్రదేశాల్లో మొక్కలు కనిపించకపోవడం తనిఖీ బృందం గుర్తించింది. సోలభం ఉ దేగలరాయి గ్రామానికి చెందిన సేగ్గే బాలన్న అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉండగా ఆయన పేరుతో పింఛను డ్రా చేసి ఆయనకు అందజేయలేదని గ్రామసభలో వెల్లడైంది. అనంతరం ఆయన మృతి చెందినప్పటికీ, ఆ పింఛను కుటుంబ సభ్యుల్లో ఒకరు తీసుకున్నట్లు తెలిసింది. లబ్ధిదారునికి కాకుండా ఇతరులకు పింఛన్లు అందజేస్తే చర్యలు తప్పవని పీడీ హెచ్చరించారు. గెమ్మెలి పంచాయతీలో మంజలి రాజులమ్మ 27-05-2025న మృతి చెందినప్పటికీ, అలాగే శోభ సూర్యనారాయణకు సంబంధించి జులై నెలలో పింఛన్ సొమ్ము డ్రా చేసినట్లు గ్రామసభలో వెల్లడైంది. ఈ మొత్తాలను తిరిగి సంబంధిత శాఖకు చెల్లించినట్లు రసీదులు చూపించాలని ఆదేశించారు. పెద్దలోచలిలో ఫారం ఫండ్స్ పనుల్లో కొలతల్లో తేడాలు ఉండటంతో పాటు ఎక్కువ పనులు చేయించి తక్కువ పేమెంట్ చేసినట్లు గుర్తించారు. కుంబిడి సింగిలో మస్టర్లలో దిద్దుబాట్లు, సంతకాలు లేకుండా పేమెంట్లు చేయడం, జాబ్ కార్డుల అప్డేషన్ లోపాలు ఉన్నాయని పీడీ దృష్టికి తీసుకువచ్చారు. మస్టర్ల సంతకాలు లేకుండా చెల్లింపులు చేయడం, పనుల్లో కొలతల్లో తేడాలు రావడం, మృతి చెందిన వారి పేర్లపై పింఛన్లు డ్రా చేయడం వంటి అవకతవకలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవని పీడీ హెచ్చరించారు. అక్రమంగా డ్రా చేసిన పింఛన్ సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని ఆదేశించారు. ఈ సామాజిక తనిఖీ ప్రజావేదిక పిడి డివివి విద్యాసాగర్, ఏపి డి. ఆర్ వెంకట రావు, ఎంపీపీ, అప్పలరాజు, ఏపి ఓ కొండబాబు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# వేరుశెనగ సాగుకు తగు సూచనలు తెలియజేసిన : ఏ డి ఏ లక్ష్మ



**( రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్: సిహెచ్ రాంబాబు. జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని వేరుశెనగ సాగు చేసే రైతులు ప్రారంభం నుండి తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా మేలైన దిగుబడులు సాధించవచ్చునని ఏడిఏ ఏ లక్ష్మ తెలియజేశారు. బుధవారం మండలంలోని ఆరంబాక హరిజనవాడ సమీప వేరుశెనగ పొలాల్లో ఆత్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్ అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమంలో ఏడిఏ లక్ష్మ మాట్లాడుతూ ఎకరాకి 200 కిలోల జిప్సం ను వేరుశెనగ విత్తిన 25 నుండి 30 రోజులకు ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు. జిప్సం వల్ల పంటకు అవసరమైన కాల్షియం, సల్ఫర్ పోషకాలు అందుతాయి అన్నారు. తద్వారా గింజలు బలంగా బరువుగా తయారవడమే కాక పప్పులో నూనె శాతం పెరుగుతుందన్నారు. జిప్సం వాడే సమయంలో పొలంలో తేమశాతం ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ముఖ్యంగా విత్తనాన్ని నాటకముందు మాన్కో జబ్ లేదా ట్రైకోడెర్మా విరిడి ని ఉపయోగించి శుద్ధి చేయటం ద్వారా తెగుళ్ల రాకుండా అరికట్ట వచ్చని బాపట్ల ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కె అచ్యుతరామరాజు తెలిపారు. అదేవిధంగా పప్పుధాన్యాలు మరియు వేరుశనగ సాగు పద్ధతులు, మట్టి ద్వారా పైరుకు సంక్రమించే వ్యాధులు గూర్చి డి పి ఎం సయ్యద్ హక్తర్ హుస్సేన్ ప్రదర్శన ద్వారా రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు అడిగిన సందేహాలకు అధికారులు వివరణాత్మకంగా సమాధానాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, పాఠశాలల పరిశీలనతో సేవలకు పదునుపెట్టిన ప్రజాప్రతినిధులు



**రంపచోడవరం, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం మండలం పరిధిలో తామరపల్లి పంచాయతీ పరిధిలోని నూనెపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని సర్పంచ్ మిర్తివాడ ఆనంద్ రెడ్డి, ముసురుమిల్లి ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పిల్లల విద్యాభ్యాస స్థాయిని తెలుసుకునేందుకు వారు చిత్రపటాల ఆధారంగా పలు ప్రశ్నలు అడగగా, చిన్నారులు చక్కటి సమాధానాలు చెప్పడం ఆకట్టుకుంది. పిల్లల ప్రతిభను మెచ్చుకున్న ప్రజాప్రతినిధులు అంగన్వాడీ టీచర్‌ను అభినందించారు. అలాగే గర్భిణీలు, బాలింతలకు అందాల్సిన పోషకాహార సరఫరా సకాలంలో జరుగుతోందో లేదో అడిగి తెలుసుకున్నారు. ఈ నెలకు సంబంధించిన పాల స్టాక్ అందలేదని అంగన్వాడీ సిబ్బంది తెలియజేయడంతో, సర్పంచ్ వెంటనే ఐసీడీఎస్ సూపర్వైజర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. దీనిపై స్పందించిన సూపర్వైజర్, అదే రోజు సాయంత్రం లోపు పాల స్టాక్ పంపిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను పరిశీలించిన నాయకులు, మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అన్నది పరిశీలించి, పిల్లలకు భోజనం వడ్డించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. పాఠశాలలో పని చేస్తున్న ఆయా, వంట మనిషి జీతాలు సకాలంలో పడుతున్నాయా అనే విషయాన్ని కూడా తెలుసుకున్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అంతేకాక తామరపల్లి గ్రామంలో వీధి లైట్ల మరమ్మతులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, ఇంచార్జి మహిళా పోలీస్ కృష్ణవేణి, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాస్, డిజిటల్ అసిస్టెంట్ హరి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలకు పెద్దపీటౌ వాలీబాల్ విజేతలకు ?50 వేల ప్రైజ్‌మనీ





**గోకవరం, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం పరిధిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడమే తన లక్ష్యమని విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు స్పష్టం చేశారు. గోకవరం మండలం రంపయర్రంపాలెం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ఉ2 ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మంగళవారం రాత్రి ఉత్సాహంగా జరిగిన ఫైనల్ పోటీలను కంబాల శ్రీనివాసరావు ప్రత్యక్షంగా వీక్షంచి క్రీడాకారులను అభినందించారు. గ్రామీణ స్థాయిలో క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి టోర్నమెంట్లు యువతకు సరైన దిశానిర్దేశం చేస్తాయని అన్నారు. ఫైనల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు నగదు బహుమతులు, కప్పులు అందజేశారు. మొదటి విజేతగా నిలిచిన ధర్మవరం టీంకు కప్పుతో పాటు ?15,000 నగదు బహుమతి, రెండో విజేత కోరుకొండ టీంకు కప్పుతో పాటు ?10,000, మూడో విజేత పెద్దాపురం టీంకు కప్పుతో పాటు ?8,000, నాలుగో విజేత రంపయర్రంపాలెం టీంకు కప్పుతో పాటు ?5,000 నగదు బహుమతులు అందజేశారు. అలాగే టోర్నమెంట్ విజయవంతమైన నిర్వహణకు ప్రోత్సాహకంగా ?12,000 నగదును నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు కంబాల శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామ పెద్దలు, యువత, క్రీడాకారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడలను ఉత్సాహంగా తిలకించారు.

# నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆధ్వర్యంలో నంద్యాలలో ఈ నెల 9 న మెగా జాబ్ మేళా.....

నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి..... నంద్యాల ఎంపీ బైరెడ్డి. శబరి..



**నందికొట్కూరు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి భారీ :మెగా జాబ్ మేళా ఏర్పాటు చేశామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వికాస శిక్షణ ప్లేస్మెంట్ సంస్థల సహకారంతో ఈ నెల 9వ తేదీన శుక్రవా రం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ పీజీ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహస్తున్నామన్నారు.ఈ జాబ్ మేళాలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ గుర్తింపు పొందిన టెక్ మహీంద్రా, టాటా ఎలక్ట్రానిక్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి దిగ్గజ సంస్థలు పాల్గొంటున్నాయనీ, మొత్తం 800 ఖాళీలను ఈ జాబ్ మేళా వేదిక ద్వారా భర్తీ చేయనున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న అర్హులైన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# గండేపల్లి మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు





**కాకినాడ జిల్లా గండేపల్లి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి మండల ఐటీడీపీ ఛాంపియన్ పసుమర్తి సుబ్రమణ్యం ఇటీవలే మరణించడంతో గండేపల్లి లోని ఆయన స్వగృహంలో సుబ్రహ్మణ్యం చిత్రపటానికి అంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి సుబ్రహ్మణ్యం టిడిపి సోషల్ మీడియాలో చురుగ్గా పాల్గొనే వారిని వారి మృతి పార్టీకి తీరని లోటని ఆయన సేవలను కొనియాడిన పోతుల మోహనరావు, గండేపల్లి మండలం పి నాయకంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పోలిన సత్యనారాయణ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని, గండేపల్లి గ్రామంలో అంగన్వాడి ఇందిర కుటుంబాన్ని, మైలవరపు కృష్ణ ఇటీవలే మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర కమ్మ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆయన వెంట గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, పసుమర్తి కృష్ణ, గొల్లవిల్లి అన్నవరం, పైల వెంకన్న, ఆళ్ల సత్తిబాబు, ఉండవిల్లి సత్తిబాబు, పోతుల దుర్గారావు, ముల్లంగి ప్రసాదు, ఉండవిల్లి బాపన్న చౌదరి, చావా వీరబాబు, గద్దె వెంకన్న, ఇమళ్ళాగంగాధర్ చౌదరి, ఉండవిల్లిబూరయ్య, ఉండవిల్లి భద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ







**యర్రగొండపాలెం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** గ్రామీణ పేదల బ్రతుకుల్లో వెలుగుల కోసం కృషి చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం మరింత అభివృద్ధి కావాలని ఐటిడిఎ ఏపీఓ కందుకూరి నాగేశ్వరరావు, ఎర్రగొండపాలెం మండల ఏపీఓ ఎం శైలజ ఆకాంక్షంచారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఎండిఓ ఆఫీస్ ప్రాంగణంలో వారు ఆవిష్కరించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, వికసితభారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అజీవికా మిషన్ (వి బి జి రామ్ జి) పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టం రాష్ట్ర ప్రభుత్వాల మీద భారం మోపుతూ, పేదల పొట్ట కొట్టే విధంగా ఉన్నదని అన్నారు. పాత చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుమ్మా బాల నాగయ్య, మండల ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాతవరంలో పల్లె పండుగ 2.0 కార్యక్రమం

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జనసేనఉటీడీపీ నాయకులు






**నాతవరం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** నాతవరంలో బుధవారం పల్లె పండుగ 2.0 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఒ ఎం.ఎస్. శ్రీనివాస్, ఏపిఒ కొండాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు సారథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గంలో ప్రతి పల్లెకు అభివృద్ధి దిశగా కొత్త ఊపొచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో అన్ని గ్రామాలు మౌలిక వసతులతో మరింతగా అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాతవరం పీఏసీఎస్ అధ్యక్షులు అపిరెడ్డి మాణిక్యం, తాండవ డీసీ మెంబర్ పారుపల్లి వరహాలబాబు, తాండవ ప్రాజెక్టు మాజీ ఛైర్మన్ పారుపల్లి కొండబాబు, దాసు, మాజీ ఎంపీపీ నేతలు విజయ్ కుమార్, మాజీ కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ శెట్టి సత్యనారాయణ, మాజీ టీడీపీ యువజన అధ్యక్షులు శెట్టి లోవ, ఇటంశెట్టి సీతామ్మూర్తి, శెట్టి నానాజీ, బంగారు రాఘవ, సుర్ల నాగబాబు, గ్రామ టీడీపీ అధ్యక్షులు సూరిబాబు, ఇటంశెట్టి సీతారామ్, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# జిమాడుగులలో 2.7ళ ఉష్ణోగ్రత



**జి మాడుగుల జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** విశాఖ మన్యం లో చలి తీవ్రత అమాంతం గా పెరిగిపోయింది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు కానిష్ట స్థాయికి చేరుకోవడం తో ప్రజలు అల్లాడుతున్నారు. బుధవారం 2.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయ్యిందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ వాతావరణం విభాగ అధిపతి ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఈ ఏడాదిలో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రత నమోదు కావడం తొలిసారి అన్నారు. రాబోయే రోజులలో ఉష్ణోగ్రతలు మరింత కనిష్ట స్థాయికి చేరుకోనే అవకాశం ఉన్నట్లు అభిప్రాయం వ్యక్తమవుతోంది. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు చంటి పిల్లలు ఉష్ణోగ్రతకు తగ్గట్టుగా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలిపారు. చలి మంట వేసుకొని ప్రజలు కాలం వెల్లడీయాల్సిన పోవడం, మధ్యాహ్నం ఒంటి గంటకి వనికించడం సాధారణం అయిపోయింది.

# పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు






**రంపచోడవరంనియోజకవర్గం, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం అడ్డతీగల మండల లీగల్ సర్వీసెస్ కమిటీ పరిధిలో, జిల్లా లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిందని పారా లీగల్ వాలంటీర్ తీగల బాబురావు తెలిపారు. జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు న్యాయ అవగాహన కల్పించటం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. జాతీయ లీగల్ సర్వీసెస్ అథరిటీ ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. మత్తుకు అలవాటు పడటం వల్ల ఆరోగ్య, కుటుంబ, సామాజిక సమస్యలు ఎలా ఉత్పన్నమవుతాయో ఉదాహరణలతో వివరించారు. అలాగే విద్య హక్కు చట్టం ప్రాముఖ్యతను కూడా విద్యార్థులకు వివరించారు. ప్రతి పిల్లవాడికి ఉచితంగా, తప్పనిసరిగా విద్య పొందే హక్కు ఉందని, ఆ హక్కులను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. న్యాయ అవగాహన కలిగిన విద్యార్థులే భవిష్యత్తులో బాధ్యతాయుత పౌరులుగా మారతారని అన్నారు. సదస్సు విద్యార్థులకు ఉపయోగకరంగా నిలిచిందని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## కడప ఇజ్తేమకు నంద్యాల మీదుగా ప్రత్యేక రైలు.......

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి....



**నందికొట్కూరు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** కడపలో జరగబోయే దీని ఇజ్తిమ కొరకు నంద్యాల మీదుగా స్పెషల్ ట్రైన్ దక్షణ మధ్య రైల్వే శాఖ ప్రత్యేక రైలు ఏర్పాటు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి బుధవారం తెలిపారు. కడపలో దీని ఇజ్తిమ జనవరి 23 నుండి 25 వరకు జరగబోతుందనీ. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు ఈ ఇజ్తిమకు హాజరవుతారని దక్షణ మధ్య రైల్వే అధికారులు స్పెషల్ ట్రైనీ నడుపుతున్నారనీ, రైలు నెంబర్ 07140 చర్లపల్లి బితిరుచానూరు 22 వ తేదీ చర్లపల్లి లో బయలుదేరి వయా నిజామాబాద్, వరంగల్, విజయవాడ,గుంటూరు, మీదుగా నంద్యాలకు 23 వ తేదీ ఉదయం 5:30 కు వచ్చి కడపకు బయలుదేరి, మళ్ళీ రేణిగుంట మీదుగా తిరుచానూరు చేరుకుంటుందనీ. రైలు నెంబర్ 07141 తిరుచానూరులో 25 జనవరి రాత్రి 11:30 కు బయలుదేరి కడపకు ఉదయం 3 గంటలకు చేరుకొని, నంద్యాల కు ఉదయం 6:50 చేరుకొని గుంటూరు, విజయవాడ, వరంగల్, నిజామాబాద్ మీదుగా చర్లపల్లికి వెళ్లనుందనీ. నంద్యాల నుండి కడపకు ఇజ్తిమకు వెళ్ళే భక్తులకు ఈ రైలు చాలా ఉపయోగ పడుతుందనీ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. దీని ఇజ్తిమకు రాను పోను క్యే స్పెషల్ ట్రైన్ వేసిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు తెలిపారు. నంద్యాల జిల్లా ముస్లిం సోదరులు ఈ ప్రత్యేక రైలును సద్వినియోగం చేసుకోవాలని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## సచివాలయంలోమంత్రివర్యులు నారా లోకేష్ ను కలిసిన నందికొట్కూరు టిడిపి నేతలు.....



**నందికొట్కూరు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం రోజున రాష్ట్ర సచివాలయం నందు విద్యాశాఖ మంత్రివర్యులు నారా.లోకేష్ ను నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ సురేంద్రనాథ్ రెడ్డి మరియు మిడ్తూరు మండల కన్వీనర్ కాతా. రమేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా అందరూ కలిసి కొద్దిసేపు ముచ్చటించడం జరిగింది.

## రాజుపాలెం రామవరం రోడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో పునః ప్రారంభం

పనులను పర్యవేక్షస్తున్న కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, సొసైటీ చైర్మన్ తోట గాంధీ



**కాకినాడ జిల్లా కిర్లంపూడి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** రాజుపాలెం నుండి రామవరం వెళ్లే రోడ్డు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవ తీసుకుని ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభించారని అందులో భాగంగా రాజుపాలెం నుండి వీరవరం వరకు పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ పనులను బుధవారం కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, కిర్లంపూడి వీరవరం సొసైటీ చైర్మన్ తోట గాంధీ కలిసి జరుగుతున్న పనులను పర్యవేక్షంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ తోట రవి మాట్లాడుతూ జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ చొరవ తీసుకుని పనులను కొన ప్రారంభించి శరవేగంగా చేయిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పోల్నాడు గ్రామాలకు అత్యవసరమైన రోడ్డును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో పూర్తవుతున్నందుకు ఏటిపట్టి గ్రామ ప్రజలందరూ ఆనందోత్సాహాలు తెలుపుతున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వీరవరం గ్రామ టిడిపి అధ్యక్షులు గొల్లపల్లి సూరిబాబు తదితరు నాయకులు పాల్గొన్నారు.

## గణపవరం ఎండూరి వారి పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది






**త్రిపురాంతకం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలం లోని ఎండూరివారి పాలెం మరియు గణపవరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు.అలాగే ఎండూరివారి పాలెం గ్రామంలో మొక్కజొన్న, పంట పరిశీలించటం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును గమనించారు,కత్తెర పురుగు నివారణకు ముందస్తు చర్యగా కార్బొఫ్యూరాన్ గుళికలను మొవ్వ లో వెయ్యటం లేదా పురుగు ఉధృత్తి ఎక్కువ ఉన్నట్లు అయితే ఏమామేక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి. ఎకరానికి 100 గ్రాములు పిచికారీ చేసుకోవాలి అని తెలపటం జరిగింది. అదే విధంగా వరి కోసిన ప్రతి రైతు తొందర పడి దళారులకు నమ్మి మోసపోవద్దు అని తెలపటం జరిగింది. ధాన్యం కోసిన ప్రతి రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి లేదా వాట్సాప్ ద్వారా షెడ్యూల్ ఇచ్చు కొని ధాన్యం అమ్ముకోవాలి అని సూచించటం జరిగింది, ప్రభుత్వం వారు మద్దతు ధర 75 కేజీ లు 1792 రూపాయలు అని చెప్పటం జరిగింది. అదే విధముగా మినుము పంట వేసే రైతుల కోసం వి. బి. ఎన్ 8 రకం మినుము విత్తనాలు మినికిట్స్ రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి అని కావలసిన వారు వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి అని కోరారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇంకా చేపించుకోని వారు ఉంటే రైతు సేవ కేంద్రం లో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుడిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేపించుకోగలరని తెలపటం జరిగింది.మరియు అన్ని రైతు సేవ కేంద్రాలల్లో యూరియా కోసం ఇండెంట్ లు పెట్టాము అని, త్వరలో రైతులకు అందుబాటులో పెడతాము అని తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సహాయకులు చిన్న మస్తాన్ నాయక్, వెంకటరామి రెడ్డి మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు

## యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు







**యర్రగొండపాలెం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** దోర్నాల మండలం పెద్ద బొమ్మలాపురం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభాలు1. బొమ్మలాపురం నుండి దోర్నాల బి.టి రోడ్డు మంజూరు : 3.90 లక్షలు ( పి ఆర్) 2. బొమ్మలాపురం నుండి దేవలూడు వరకు తారురోడ్డు మంజూరు : 3.25 లక్షలు ( ఐటీడీఏ)3. జడ్.పి. నిధుల నుండి 3 మంచినీటి బోర్లు మంజూరు : 15,00,000/-4. వీరభద్రస్వామి కాలనికి జల్ జీవన్ మిషన్ క్రింద ఇంటింటి కొలాయిలు మంజూరు : 15,00,000/- 5. గండి వీరభద్రస్వామి గుడి నుండి పడమటపల్లె వరకు యస్ సి పాలెం మంచినీటి పైప్ లైన్ మంజూరు : 11,50,000/-6. బోయలపల్లె వెంకయ్య ఇంటి నుండి లింగయ్య డొంక వరకు సిమెంటు రోడ్డు మంజూరు : 10,00,000/-7. గండి వీరభద్రస్వామి గుడి నుండి వెన్నా పాపిరెడ్డి చెరువు కాలువ 'రిపేర్ ఎఫ్డిఆర్ నిధులు మంజూరు : 16,00,000/-8.వీధి లైట్లు ఎరిక్షన్ బాబు సొంత నిధులతో మంజూరు : 2,00,000/-9. గండి చెరువు కాలువ మరమ్మతులు మంజూరు: 5,00,000/-10. గండి చెరువు ఫీ.ఐ.=. నిధులు మంజూరు : 7,00,000దీంతో పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి గ్రామ ప్రజలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తూ ఎరిక్షన్ బాబు కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, టీడీపీ కూటమి నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి నుంచి లోకేశ్ జన్మదినం వరకు జాతీయస్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు : ప్రత్తిపాటి

సంక్రాంతి ముగిసిన వెంటనే ప్రారంభమయ్యే పోటీలతో రైతులు, ప్రజలకు సంతోషం, ఉత్సాహం.

స్థానిక గోల్కొండ గార్డెన్స్ లో ఎడ్ల పోటీల నిర్వహణ పనులు ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.






**చిలకలూరిపేట జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** తెలుగువారి ఆరాధ్య దైవం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి (జనవరి 18) నుంచి, భవిష్యత్ నాయకుడు మంత్రి నారాలోకేశ్ జన్మదినం (జనవరి 23) వరకు చిలకలూరిపేటలో జాతీయ స్థాయి ఎడ్ల బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నట్టు మాజీమంత్రి, శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఎడ్ల పోటీలతో రైతులకు, ప్రజలకు ఎనలేని ఆనందం..ఉత్సాహం బుధవారం ఆయన ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్ల పనుల్ని ప్రారంభించి, మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేటలోని స్థానిక గోల్కొండ గార్డెన్స్ లో పాలపళ్ల సైజు నుంచి సీనియర్ విభాగం వరకు ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సంక్రాంతి పండుగ అనంతరం రైతులు అమితంగా ఇష్టపడే ఎడ్ల పోటీల పండుగ ప్రారంభంతో వారికి ఎనలేని ఆనందం, ఉత్సాహం లభిస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో విశేష అనుభవమున్న సాంబశివరావు పర్యవేక్షణలో పోటీలు ఘనంగా నిర్వహించ నున్నట్టు తెలిపారు. పశువులు, ముఖ్యంగా ఒంగోలు జాతి ఎడ్ల పోషణపై రైతులకు ఆసక్తి పెంచేందుకు ఇటువంటి పోటీలు దోహదపడతాయని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిడిసిసి మాజీ చైర్మన్ మానం వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, పోటీల నిర్వాహకులు సాంబశివరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు , టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, ముద్దన నాగేశ్వరరావు, పోపూరి వెంకయ్య, కంచర్ల శ్రీనివాసరావు, గుర్రం నాగపూర్ణ చంద్రరావు, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సుండి పెంట గ్రామంలో రోడ్లు ఏర్పాటు చెయ్యాలని. టి యు సి ఐ అధ్యక్షలు వై ఆశీర్వాదం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు!





**సున్నిపెంట, శ్రీశైలం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం సున్నిపెంట లో స్థానిక పియుసి కార్యాలయంలో టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం మాట్లాడుతూ సుండి పెంట గ్రామ లో ఇంటర్నల్ రోడ్ల కోసం దాదాపు ఐదు కోట్ల రూపాయలు కేటాయించిందని.అంబేద్కర్ సెంటర్ ఆర్టీసీ బస్టాండ్ పూర్ణానందస్వామి ఆశ్రమం వెస్టన్ కాలనీ నుండి జిఎంఆర్ పాలిటెక్నిక్ వరకుఈ రోడ్ల నిర్మాణం. జరిగింది రోడ్లు సర్వే జరిగాయి. అయితే కొంతమంది వ్యాపారస్తులు.ఈ రోడ్ల నిర్మాణం. కొంతమందితో కుమ్మక్కై సంతకాలు సేకరణ చేసి అధికారులకు పంపడం బాధాకరంసుండి పెంట రోడ్లు గుంతలు గుంతలు గా ఉండడం వల్ల ఎంతోమంది ప్రజలు టూవీలర్ల మీద కిందపడి కాళ్లు చేతులు విరగ కొట్టుకున్నారు విద్యార్థులు వాహనదారులు వృద్ధులు వికలాంగులు ప్రజలు రోడ్ల ఈ రోడ్లపై తిరగాలంటే ప్రాణాన్ని అరిచేతుల లో పెట్టుకుని ఈ రోడ్లపై తిరగాల్సి వస్తుంది. ఇది గమనించిన ప్రభుత్వం ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసింది కొంతమంది వ్యాపారస్తులు రోడ్లకు అడ్డంగా గృహాలు షాపులు నిర్మించి ఈ రోడ్లు మాకు వద్దంటూ సంతకాల సేకరణ చేస్తున్నారని గ్రామం అభివృద్ధి అడ్డుకోవడం జరుగుతుందని ఇది అత్యంత హేయమైన చర్యని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలే గాని కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని ఒకరిద్దరి స్వలాభాల కోసం రోడ్లు ఆపవద్దని ప్రభుత్వం తక్షణమే సుండి పెంట గ్రామంలో రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కార్మిక గిరిజన ప్రజాసంఘాలు కోరడమైనది ఈ కార్యక్రమంలో స్థానిక టి యు సి ఐ నాయకులు వై శీను పి మల్లికార్జున బాబు సమద్ శిక్షవలి గోపాల్ నాయక్ దామోదర్ రెడ్డి. కొమరం భీమ్ చెంచు గిరిజన సంక్షమ సంఘం నాయకులు కుటుంబం వెంకటేశం అంకన్న కొల్లమయ్య భ్రమరాంబ పార్వతి కామేశ్వరి పిట్ట మల్లయ్య బాబు వీరన్న తదితరులు పాల్గొన్నారు,,,

## నందికొట్కూరులో పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఉచిత మెడికల్ క్యాంపు..




**నందికొట్కూరు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో మెడిక్యూర్ హాస్పిటల్, నందికొట్కూరు వైద్య బృందం ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించింది. ఈ మెడికల్ క్యాంపులో ప్రజలు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తపోటు (బీపీ), షుగర్, కంటి సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు ఆరోగ్య సంరక్షణపై అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.

## మిస్సింగ్ కేసును చేదించిన వైపాలెం పోలీసులు



**యర్రగొండపాలెం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** గ్రామానికి చెందిన పోలేపల్లి గోవిందులు (40) అనే వ్యక్తి ఈనెల 4 తేదీ నుంచి కనిపించకపోవడంతో అతని భార్య పోలేపల్లి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై పి చౌదయ్య మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఎస్సై చౌదయ్య నేతృత్వంలోని బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వివరాలను సేకరించి మంగళవారం రాత్రి శ్రీశైలంలో గుర్తించారు. ప్రస్తుతం ఆయన సురక్షతంగా ఉన్నారని, అవసరమైన చట్టపరమైన చర్యలు పూర్తి చేసి బుధవారం కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు.ఈ సందర్భంగా ఎస్సై చౌదయ్య మాట్లాడుతూ తప్పిపోయిన వారు ఎవరికైనా తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.





చిలకలూరిపేట: ప్రభుత్వం నుంచి అనారోగ్య బాధితులకు మంజూరైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కుల్ని ఎమ్మెల్యే ప్రత్తిపాటి మంగళవారం లబ్ధిదారులు, వారి కుటుంబసభ్యులకు అందజేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో కూటమి నాయకులతో కలిసి 28 మందికి రూ.17.80 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల్ని స్వయంగా అందించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షమం ప్రభుత్వ విధానం

రాష్ట్ర ఖాదీ, గ్రామీణ పరిశ్రమల వైస్ చైర్మన్ కన్నబాబు..

చిన శంకర్లపూడిలో రైతులకు ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ..



**ప్రత్తిపాడు, (అఖండభూమి న్యూస్ జనవరి 7):** రైతుకు రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం కూటమి పాలనకు నిదర్శనమని రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వైస్ చైర్మన్ కొమ్ముల తిరుపతి కుమార్(కన్నబాబు) అన్నారు. బుధవారం ప్రత్తిపాడు మండలంలోని చిన్నశంకర్ల పూడి,పెద్దిపాలెం,లంపకలోవ,ఉత్తరకంచి గ్రామాల్లో తాసిల్దార్ సూర్యప్రభ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ గ్రామసభల్లో కన్నబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం రైతులకు ప్రభుత్వ రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ఉన్న పాస్ పుస్తకాలను రద్దుచేసి నిర్దిష్టమైన సమాచారంతో తప్పులు లేకుండా కూటమి ప్రభుత్వం రైతుకు తమ భూమిపై పూర్తి హక్కు కలిగి ఉందనే నమ్మకం కలిగించేలా పాస్ పుస్తకాలు ముద్రించి పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మిరియాల శ్రీను సర్పంచ్ మంతెన శ్రీను,పిల్లా పద్మరాజు,లొండ వెంకటేష్,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఆర్ ఉద్యోగులకు మద్దత్తు గా శాసనసభ్యులు గొల్లపల్లి..



**యానం జనవరి 7 అఖండ భూమి న్యూస్** యానాం ప్రజాపనుల శాఖలో ఎన్.ఎం.ఆర్ సి.ఎల్.ఆర్ గా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నవారికి ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయలేదని పుదుచ్చేరి మరియు యానాంలో ఉద్యోగులు చేస్తున్న నిరసనకు యానాం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మద్దత్తు తెలిపారు. ఎన్నోఏళ్ళుగా విధులు నిర్వహిస్తున్నా కానీ వారికి ఎలాంటి మార్పులు లేకుండా ప్రభుత్వం వారికి ఎలాంటి మద్దత్తు ఇవ్వకపోవడానికి కారణాలు ప్రభుత్వానికి తెలియాలని ఎమ్మెల్యే గొల్లపల్లి తెలిపారు. గతంలో కూడా నేను అమరణ నిరహార దీక్ష చేసిన సమయంలో కూడా ఎన్.ఎం.ఆర్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కూడా చేయడం జరిగింది. అనేకసార్లు అసెంబ్లీ సమావేశాల్లో కూడా ప్రస్తావించడం జరిగిందని అదే సమయంలో మిల్క్ బాయిలర్ కూడా 18 వేలరూపాయలు జీతం పెంచడం జరిగిందని గుర్తుచేశారు.చాలి చాలని జీతాలతో కుటుంబాలను పోషిస్తూ పిల్లలు స్కూల్ ఫీజులు కట్టాలేక పలు ఇబ్బందులు పడుతున్నారని, మీరు అంతా కలసికట్టుగా పోరాడితే మీకుతోడు గా ఉంటానని వారికి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ హామీ ఇచ్చారు.

## విద్యుత్ వినియోగదారులతో అవగాహన సదస్సు నిర్వహించిన ఏఈ సూర్యనారాయణ






**ఏలేశ్వరం, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో విద్యుత్ వినియోగదారులతో విద్యుత్ శాఖ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పచ్ బీశెట్టి అప్పలరాజు,ఏఈ సూర్యనారాయణ ముఖ్య అతిథులగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గ్రామ విద్యుత్ వినియోగదారులతో అదధికారులు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ నేపథ్యంలో నాయకులు గ్రామంలో వుండే పలు సమస్యలపై వినియోగదారు అధికారులకు వివరించారు.గ్రామంలో పలు చోట్ల విద్యుత్ వైర్లు క్రిందికి ఉండటం వలన ఇబ్బందులకు గురవుతున్నావని తెలిపారు.గ్రామంలో పాఠశాల వద్ద విద్యుత్ వైర్లు క్రిందికి వేలాడుతున్నాయని వాటిని వెంటనే సరి చేయాలని సూచించారు.గ్రామ నాయకులు సూచించిన సమస్యలను పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి విద్యుత్ శాఖ అధికారులు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బస్సా ప్రసాద్,మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,బండారు సూరిబాబు,లైన్ ఇన్స్పెక్టర్, రాజు,లైన్మెన్,అప్పారావు,హెల్పర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన కాకి వినయ్



**రౌతులపూడి జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర వైసీపీ రైతు విభాగం కార్యదర్శి కాకినాని తనయుడు కాకి వినయ్ తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో నా తండ్రి కాకి నాని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఆశీస్సులతో ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జగన్ కు వివరించారు. మొత్తం కాకి వినయ్ మాట్లాడుతూ మా కుటుంబం ఎప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి పనిచేస్తుందని తెలిపారు.

## పోలవరం జిల్లా అభివృద్ధికి సీఎం సహకారం కోరిన ఎమ్మెల్యే శిరీషదేవి



**రంపచోడవరం, జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** పోలవరంజిల్లా ఏర్పాటు శుభ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీఉఎస్టీ సంక్షమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషదేవి కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల సమీక్షకు జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రిని ఆమె మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా పోలవరం జిల్లాను ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పోలవరం ప్రాజెక్టు కారణంగా ప్రభావితమైన నిర్వాసితుల పునరావాసం, పునర్నివాస ప్యాకేజీల అమలుపై ముఖ్యమంత్రికి వివరించి, వాటిని వేగవంతం చేయాలని విన్నవించారు. అలాగే నూతన జిల్లాగా ఏర్పడిన పోలవరం సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎమ్మెల్యే శిరీషదేవి విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆమె తెలిపారు. పోలవరం జిల్లా అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్టు పేర్కొన్నారు.

## కోడి పందేలు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరం

జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం చట్టరీత్య నేరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్, తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు మరియు పొట్టేళ్ళ పందేలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్య నేరమని తెలిపారు. కోళ్లకు కాలికి కత్తులు కట్టడం గాయాలు చేయడం మూగ జీవులకు హాని కలిగించి ఆనందించడం మరియు మూగజీవాలపై పందేలు కాయడం నేరం అవుతుందన్నారు. కోడి పందేలు నిర్వహించిన, ప్రోత్సహించిన, పాల్గొనిన వారిపై చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకొనబడును. ఈ ఉత్తర్వులు ఉల్లంఘించిన వారి పై సెక్షన్ 10 - ఆంధ్ర ప్రదేశ్ గేమింగ్ ఆక్ట్ 1974 మరియు సెక్షన్ 34- జంతుహింస నివారణ చట్టం 1960 ల ప్రకారం చట్ట రీత్యా క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు.కోడి పందాలు నిర్వహించడం పాల్గొనడం చట్టరీత్యా నేరమని గోడ పత్రికను జిల్లా కలెక్టర్ తో పాటుగా పశు సంమిధక శాఖ జెడి డాక్టర్ వేణుగోపాల్, ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం ఉ హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, సివిల్ సప్లైస్ డి యం.శ్రీలక్ష్మ,కలెక్టరేట్ ఏ ఓ.మల్లిఖార్జున్ రావ్,డి ఎస్ పి. ఆవిష్కరించారు.

## ములికే రాయుడు మృతి తీరని లోటు

మాజీ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ములికే సత్యనారాయణ



**ప్రత్తిపాడు జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** సగర సంగం నాయకులు ములికే రాయుడు మృతి తీరని లోటు అని మాజీ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ములికే సత్యనారాయణ అన్నారు. చిన్న శంకర్ల పూడి గ్రామంలో ములికే రాయుడు ఇటీవల కాలంలో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల సగర సంఘం నాయకులు పరామర్శించి రాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. సంఘం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి సత్యనారాయణ, నక్కా కిషోర్,పోటు కృష్ణ, చనిబోయిన నాగేశ్వరరావు, ములికి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్ల గ్రామానికి ఆరోగ్య భరోసా హెల్త్ కేర్ సెంటర్ భూమి పూజ

కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం ఉ ప్రజారోగ్యానికి పెద్దపీట



**దేవనకొండ జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలం ఆలూరు నియోజకవర్గం కప్పట్రాళ్ల గ్రామంలో హెల్త్ కేర్ సెంటర్ నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమానికి టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి మేడం, ఆలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ వెంకప్ప అన్నగారు, కప్పట్రాళ్ల వాల్మీకి బోయ కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మేడం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కప్పట్రాళ్ల గ్రామంలో హెల్త్ కేర్ సెంటర్ ఏర్పాటు కావడం వల్ల స్థానిక ప్రజలు ఇకపై చిన్నచిన్న వైద్య అవసరాలకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని, అత్యవసర పరిస్థితుల్లో కూడా తక్షణ వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్, మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ గారు, బోయ సరోజ మేడం పాల్గొని భూమి పూజను విజయవంతంగా నిర్వహించారు. అలాగే జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమానికి ఘనత చేకూర్చారు. గ్రామాభివృద్ధి, ప్రజారోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని నాయకులు స్పష్టం చేశారు. కార్యక్రమం చివరగా జై జనసేన.. జై కూటమి.. నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగింది.ఉ

## జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ శ్రీ చింతకాయల రాజేష్




**జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లను సందర్శనకు విచ్చేసిన అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా (ఖూూ) గారిని, నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ చింతకాయల రాజేష్ గారు ఋూ కార్యాలయం లో మర్యాదపూర్వకంగా కలిశారు. ?ఈ సందర్భంగా ఎస్పీ గారికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. నర్సీపట్నం పట్టణంలోని శాంతి భద్రతల పరిరక్షణ మరియు ఇతర అంశాల పట్ల ఎస్పీ గారు చూపుతున్న చొరవను ఈ సందర్భంగా అభినందించారు.

## శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు భక్తుల విరాళం




**శ్రీశైలం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న అన్న ప్రసాద వితరణకు బి.శ్రీనివాసరావు, రాజమండ్రి,వారుఅన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,25,000/-లను బి.శివ రామ కృష్ణ ప్రసాద్, హైదరాబాద్, వారు విరాళం రూ. 1,25,000/-లనుమరియు బి. వెంకట తిమ్మ రాజు రాజమండ్రి వారు విరాళం రూ. 1,25,000/-లనుశ్రీమతి బి. హరిక రాజమండ్రి వారు విరాళం రూ. 1,25,000/-లను బి.సత్య వెంకట సీతాభవాని రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను బి.నీతిష్ కృష్ణ విరాళం రూ. 1,00,000/-లను బి.మానస , రాజమండ్రి వారు లివిరాళం రూ. 1,00,000/-లను శ్రీ బి.రామారావు రాజమండ్రి వారు విరాళం రూ. 1,00,000/-లను బి. తిమ్మ రాజు రాజమండ్రి వారు లివిరాళం రూ. 1,00,000/-లను అన్నప్రసాద వితరణ పథకానికిఒకే కుటుంబానికి చెందినవారుమొత్తంగా విరాళం రూ. 10,00,000/-లనుఅందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకుఅందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం వీరందరికీ అందజేయబడ్డాయి.

## శ్రీ సాక్షగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** లోక కల్యాణం కోసం దేవస్థానం శ్రీ సాక్ష గణపతి స్వామి వారికి విశేష అభిషేకాన్ని నిర్వహించింది. కాగా ప్రతి బుధవారం, సంకటహరచవితిరోజులు మరియు పౌర్ణమిరోజులలో శ్రీసాక్షగణపతి వారికి ఈ విశేషఅభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా సర్కారిసేవగా నిర్వహించబడుతున్నాయి. ఉదయం సాక్షగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, పలుఫలోదకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం,కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందని చెప్పబడుతోంది. కాగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షగణపతిగా పేరొందాడు. చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు.

## లెఫ్ట్ పవర్ హౌస్ సిహెచ్ 64 జన్కో యూనియన్ ఏ ఐ టి యు సి క్యాలెండర్ ఆవిష్కరణ









**లెఫ్ట్ పవర్ హౌస్, శ్రీశైలం జనవరి 07 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంలెఫ్ట్ పవర్ హౌస్ సీ హెచ్ -64 జెన్కో యూనియన్, ఏఐటియుసి క్యాలండర్ పవర్ హౌస్, కాన్ఫరెన్స్ హాల్ ఏఆదినారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది, అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది, క్రిష్ణగిరి, గ్రామం అమ్రాబాద్ మండలం, లోని జెన్కో లెఫ్టర్ హౌస్ లో ఏఐటీయూసీ హెచ్ 64 క్యాలెండర్ లను ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకరు, శివకుమార్ గౌడ్, డి ఈ గోపాల్ డి ఈ జనరల్ పాల్గొని ఆవిష్కరించారు, అనంతరం ఏఐటీయూసీ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31 తేదీన ఏఐటీయూసీ ఆవిర్భవించింది, భారతదేశానికి స్వతంత్రం పూర్వమే అనేక కార్మిక చట్టాలను సాధించడం జరిగింది, భారతదేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి ప్రశ్నించే తత్వాన్ని అన్ని వర్గాల కార్మిక సంఘాలకు సంఘాలుగా ఏర్పాటు చేయడానికి హక్కు కల్పించింది, సమాన పనికి సమాన వేతనం కావాలని కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని కార్మికులకు ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలని కార్మికులకు 57 సంవత్సరాల్లో నిండిన తర్వాత పింఛన్ సౌకర్యం కల్పించాలని సంపూర్ణ భారతదేశానికి స్వతంత్రం కావాలని మొట్టమొదటిసారిగా నినాదం ఎత్తుకొని భారత దేశ స్వతంత్రం కోసం ఎంతో మందిని ప్రాణ త్యాగాలు చేశారు, గ్రామపంచాయతీ కార్మికుల నుంచి ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం కార్మికుల, ఆస్పత్రి కార్మికుల, రైల్వే కార్మికుల, సింగరేణి బొగ్గు గని కార్మికుల, బిఎస్ఎన్ఎల్, ఎల్ఐసి, జెన్కో ఆర్టిజన్స్, ఆర్టీసీ, బిఎస్ఎన్ఎల్, ఈజీఎస్, లోడింగ్ అన్ లోడింగ్ హమాలి వర్కర్స్, చాటకూలి, మున్సిపల్ వర్కర్స్, పోస్ట్ ఆఫీస్, భవన నిర్మాణ కార్మికులు కర్షకులు రైతు ల ఇంకా ఎంతో మంది కార్మికుల కోసం నిరంతరం ఎన్నో పోరాటాలు చేసి హక్కులను సాధిస్తే 44 చట్టాలను సాధిస్తే ఇప్పుడున్న బిజెపి ఎన్డీఏ సర్కార్ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి గారు 44 చట్టాలను రద్దు చేసి నాలుగు కోట్లుగా తీసుకొచ్చి దాన్ని కూడా ఇప్పుడు వ్యక్తి వేసే కార్యక్రమం తీసుకున్నాడు, ఆనాడు పోరాటాల త్యాగ ఫలితంగా వచ్చిన హక్కులను హిందీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ హక్కులను కదరాసిందని ఆయన అన్నారు, కాబట్టి హక్కులను హరించి బడ పెట్టుబడుదారి పారిశ్రామికతలకు అప్పజెప్పడానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నది, అందుకనే కార్మికులు ఏకమై హక్కులను భంగం కలగకుండా పోరాటాల ద్వారా మళ్లీ 44 చట్టాలను సాధించుకోవాలని మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జెన్కో హెచ్ - 64యూనియన్ అధ్యక్షుడు కార్యదర్శి లు ఎం రామయ్య, బి,లక్ష్మయ్య, విశ్వ కుమార్, బి, శంకర్, సిహెచ్,శ్రీను, పి మల్లికార్జున్, ఆర్ రామసుబ్బయ్య,, పి,మల్లికార్జునరావు, ఎస్.కె మబుల్ భాష, ఎస్.కె అబ్దుల్ ఖాదర్, తదితర కార్మికులు ఈ ఆవిష్కరణలోపాల్గొన్నారు,,

## POCSO కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష



బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం ఉ కేసు

విజయవంతానికి కృషి చేసిన పోలీస్, న్యాయశాఖ అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**మహబూబ్ నగర్. జనవరి 7. (అఖండ భూమి న్యూస్)** :మహబూబ్‌నగర్ జిల్లాలోని మహిళలు ఉ పిల్లలపై నేరాల (గూజూూ) ప్రత్యేక న్యాయస్థానంలో న్యాయమూర్తి తమన్ రాజ రాజేశ్వరి (గాజూశ్రీ. ూవంంఅశీఅం జీబఎస్త్రవ టశీతీ్ తీఖుశ్రీ శీట ఖుజూవ ఉ గూజూూ ఋంవం) బుధవారం కీలక తీర్పు వెలువరించారు.భూత్పూర్ మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన చిట్ల పల్లి సతయ్య, తండ్రి రాములు, వయస్సు 47 సంవత్సరాలు, వృత్తి ఉ వ్యవసాయం అనే నిందితుడు, తేదీ 23-05-2023 నాడు మైనర్ బాలికపై లైంగిక దాడి చేసినట్లు నేరం రుజువుకావడంతో, న్యాయస్థానం అతనికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000/- జరిమానా విధించింది.అలాగే బాధిత బాలికకు రూ.5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) పరిహారం చెల్లించాలని ఆదేశించింది. ఈ కేసులో మొత్తం 8 మంది సాక్షలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టి వాదనలు వినిపించగా, అప్పటి భూత్పూర్ ఎస్ఐ బాస్కర్ రెడ్డి కేసు నమోదు చేయగా, భూత్పూర్ సీఐ రజిత రెడ్డి సమగ్ర దర్యాప్తు నిర్వహించి చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుతం భూత్పూర్ సీఐగా ఉన్న రామకృష్ణ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ చంద్రశేఖర్ (గాజ-31), పీసీ అరవింద్, ఏఎస్ఐ బాలకృష్ణ లు సాక్షలను కోర్టులో హాజరుపరచడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కేసు విజయవంతంగా ముగియడానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బందిని మరియు న్యాయశాఖ అధికారులను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి నేరాలపై కఠిన చర్యలు తప్పవని, మహిళలు మరియు బాలల రక్షణకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## సంక్రాంతి పండగ దృష్ట్యా NH44 బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పరిశీలన ఉ ముందస్తు ట్రాఫిక్ చర్యలు

ఎస్పీ డి.జానకి, ఐపిఎస్





**మహబూబ్ నగర్. జనవరి 7. (అఖండ భూమి న్యూస్) :** సంక్రాంతి పండగ సందర్భంగా రాష్ట్ర రాజధాని నుండి మరియు వివిధ జిల్లాల నుండి సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికుల రాకపోకలు అధికంగా ఉండనున్న నేపథ్యంలో, మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ నేషనల్ హైవేఉ44 పరిధిలోని బాలానగర్ ఫ్లైఓవర్ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాలానగర్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కొనసాగుతున్న కారణంగా పండగ ప్రయాణికులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ సంబంధిత నేషనల్ హైవే అథరిటీ అధికారులకు మరియు నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లకు స్పష్టమైన సూచనలు జారీ చేశారు. అనంతరం రాజాపూర్ గ్రామము నందు కూడా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని, ముఖ్యంగా పనులను వేగవంతం చేయాలని, అవసరమైన చోట్ల స్పష్టమైన దిశా సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పండగ రోజుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వాహనాల రాకపోకలు కొనసాగేందుకు పోలీస్ శాఖ సమన్వయంతో అవసరమైన ట్రాఫిక్ నిర్వహణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా ముందస్తుగా ఈ సూచనలు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున గౌడ్, చీనూ× అధికారులు, ఫ్లైఓవర్ కాంట్రాక్టర్, బాలానగర్ ఎస్ఐ లెనిన్, రాజాపూర్ ఎస్సై శివానందం తో పాటు బాలానగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ పట్టణంలో అనధికార ఆటోలపై స్పెషల్ డ్రైవ్

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల విస్తృత తనిఖీలు ఉ జనవరి 31 వరకు గడువు




**మహబూబ్ నగర్. జనవరి 7 (అఖండ భూమి న్యూస్):** అనధికార ఆటోలపై స్పెషల్ డ్రైవ్ ఉ ఫిబ్రవరి 1 నుండి మళ్లీ తనిఖీలు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపిఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సీఐ ఎం.భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా మహబూబ్‌నగర్ పట్టణ పరిధిలో ఆటోలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించబడింది. ఈ స్పెషల్ డ్రైవ్‌లో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నంబర్లు లేని ఆటోలపై నంబర్లు వేయించడం జరిగిందని, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ వంటి తప్పనిసరి పత్రాలు లేని ఆటోలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు మరియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ రాములు విజ్ఞప్తి మేరకు ఈ నెల 31వ తేదీ వరకు అవసరమైన పత్రాలను సరి చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు ట్రాఫిక్ సీఐ ఎం.భగవంత్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 1వ తేదీ నుండి పట్టణంలో మళ్లీ ఆటోలపై కఠిన తనిఖీలు నిర్వహించబడతాయని, నిబంధనలు పాటించని ఆటోలపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, తమ వాహన పత్రాలు సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు.

## నంచర్ల కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యకలాపాలు ఉ భద్రతపై ఆందోళన





**మహమ్మదాబాద్ . జనవరి 7 (అఖండ భూమి న్యూస్) :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల కేంద్ర ప్రాథమిక పాఠశాల ఆవరణలో గత కొద్ది రోజులుగా గుర్తుతెలియని వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేణుకా దేవి, ఉపాధ్యాయులు బిజం భీంరెడ్డి దిశ ప్రతినిధికి తెలిపారు. మంగళవారం రాత్రి మళ్లీ ఈ తరహా ఘటన చోటుచేసుకోవడంతో ఉపాధ్యాయులు, గ్రామస్తుల్లో ఆందోళన నెలకొంది. ఈ విషయమై గతంలోనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించడంలేదని వారు వాపోయారు. పాఠశాల ఆవరణలో ఈ తరహా ఘటనలు పునరావృతమవడం వల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని, చదువుపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. పాఠశాల సమీపంలో రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైతే పాఠశాల ప్రహరీ గోడ బలోపేతం చేయాలని గ్రామస్తులు సూచిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, పోలీస్ అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559